18 వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## వైఎస్ఆర్ కడప
ఆదివారం 16 మార్చి 2025 : పేజీలు 8

## దళిత గ్రూపులంటే అధికారులకు చిన్న చూపా?



ఆరు నెలలుగా మహిళలను తిప్పుకుంటున్న వెలుగు, బ్యాంక్ అధికారులు.

మీరు ఎవరికైనా ఫిర్యాదు చేసుకో అంటున్న వెలుగు సిసి.

18 ఏళ్లుగా గ్రూప్ లో ఉన్న 50వేల రుణం ఇవ్వకపోవడం గమనార్హం.

వార్త 2పేజీలో

# ఆ పనులకు గడువు.. 15 రోజులే



- అర్థాంతరంగా ఆగిన పల్లెపండుగ పనులపై ప్రభుత్వం సీరియస్
- వాస్తవ పరిస్థితిపై నివేదిక కోరిన ఉన్నతాధికారులు
- మార్చి చివరిలోపు పూర్తి చేయాలని ఆదేశాలు
- అత్యవసర నిధుల విడుదలకు అంగీకారం

**కడప బ్యూరో - మేజర్ న్యూస్**

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ పనులు సాగటం లేదు. నిధుల కొరతతో అధికారులు చేతులెత్తేశారు. గ్రామాలలో పెద్దఎత్తున సిమెంట్ రహదారులు, మురుగుకాలువలతో పాటు గోవులను రక్షించే ఆలోచనతో గోశాలల నిర్మాణాలు చేపట్టారు. 2024 అక్టోబర్ లో ప్రారంభించిన ఈ కార్యక్రమం ముందుగా సంక్రాంతి పండుగనాటికి కచ్చితంగా పనులన్నింటినీ పూర్తిచేయాలని, తద్వారా పల్లె పండుగ పేరుకు సార్థకత చేకూరుతుందని ప్రభుత్వం ప్రారంభించింది. జిల్లా వ్యాప్తంగా రూ.84.87 కోట్ల విలువైన 1,071 నిర్మాణ పనులు చేపట్టేందుకు నిర్ణయించింది. అయితే అనుకున్న విధంగా ముందుకు సాగలేదు. పనులు అర్థంతరంగా ఆగిపోయాయి. దీనిపై ప్రభుత్వం స్పందించింది. పనులు సకాలంలో పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ అవసరం మేరకు అత్యవసర నిధులు విడుదల చేసింది

2లో

## పటిష్టంగా ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణ

### డీఆర్వో యం.విశ్వేశ్వర నాయుడు



**కడప ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఈ నెల 16, 17వ తేదీలలో జరిగే ఏపీపీఎస్సీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, జూనియర్ అసిస్టెంట్ ఇన్ డా.యన్.టి.ఆర్ హెల్త్ యూనివర్సిటీకి సంబంధించి పరీక్షల నిర్వహణ పై సంబందిత అధికారులతో డీఆర్వో యం. విశ్వేశ్వర నాయుడు సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఆరు పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఏపిపిఎస్సి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోడిఆర్వో గారి ఛాంబర్లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో నిర్వహించే ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, జూనియర్ అసిస్టెంట్

మిగతా 2పేజీలో

## వైయస్ వివేకా హత్య కేసులో న్యాయపోరాటం కొనసాగిస్తా!

### వివేకానంద రెడ్డి ఆరవ వర్థంతి వేడుకలు - తండ్రికి నివాళులు అర్పించిన వైయస్ సునీత



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని డిగ్రీ కళాశాలకు వెళ్లే రహదారిలో ఉన్న వైయస్సార్ బర్రియల్ గ్రౌండ్లో శనివారం వైయస్ వివేకానంద రెడ్డి 6వ వర్థంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ వివేకానంద రెడ్డి కుమార్తె వైఎస్ సునీత రెడ్డి, రాజశేఖర్ రెడ్డి బంధువులు పాల్గొని ఆయన ఆయన ఘాటు వద్ద పుష్పగుచ్చాలు పెట్టి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ వివేకానంద రెడ్డి లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. వైయస్ వివేకానంద రెడ్డిహత్య జరిగి ఆరు సంవత్సరాలు అవుతుందని నిందితులందరూ బయట ఉన్నారని అందరూ తమ జీవితాలను ఆనందంగా గడుపుతున్నారని అన్నారు.వైయస్ వివేకానంద రెడ్డి హత్య జరిగితే ఇంతవరకు న్యాయం జరగలేదని మరి ఎవరికో న్యాయం జరుగుతుందని ఎలా అర్థం చేసుకోవాలన్నారు. న్యాయం జరిగేంత వరకు న్యాయపోరాటం అయితే కచ్చితంగా చేస్తూనే ఉంటానన్నారు. ఈ కేసులో నిందితుల కన్నా తామే ఎక్కువ శిక్ష అనుభవిస్తున్నామన్నారు. ఈ కేసులో కచ్చితంగా న్యాయం జరుగుతుందన్న నమ్మకం నాకు ఉందన్నారు. సిబిఐ వాళ్ళు మళ్లీ ఇన్వెస్టిగేషన్ మొదలు పెడతారని ఒక నమ్మకం ఉందన్నారు. ఈ కేసులో ఇన్వెస్టిగేషన్లో సమయంలో చాలా జరిగాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కొంత సపోర్ట్ అయితే చేస్తామన్నారు అనే ఆమె తెలిపారు.ఈ కేసులో ఉన్న సాక్షులందరూ చనిపోతున్నారని, సాక్షులందరి హెల్త్ గురించి సెక్యూరిటీ అంతా చూసుకోవాలన్నారు. సాక్షుల మీద చాలా ప్రెషర్ పెడుతున్నారని

మిగతా 2పేజీలో

# పటిష్టంగా ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

ఇన్ డా. యన్.టి.ఆర్ హెల్త్ యూనివర్సిటీ పరీక్షల నిర్వహణపై... డిఆర్వో యం. విశ్వేశ్వర నాయుడు ఏపీపీఎస్సీ పరీక్షల జిల్లా ప్రత్యేక అధికా రులైన పర్యవేక్షకులు యం.డి. బాబర్, (అసిస్టెంట్ సెక్రెటరీ), మానిటర్ మరియు ఎ. శివ నారాయణ రెడ్డి, (సెక్షన్ ఆఫీసర్)లతో కలిసి పరీక్షల విధులు కేటాయించిన 06 మంది లైజెన్ ఆఫీసర్లు, 06 మంది చీఫ్ సూపరింటెండెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మరియు జూనియర్ అసిస్టెంట్ ఇన్ డా.యన్.టి.ఆర్ హెల్త్ యూనివర్సిటీ పోస్టుల భర్తీ కోసం. ఈ నెల 16, 17వ తేదిలలో ఉదయం 09.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 02.30 గంటల నుంచి సాయంత్రం 05.00 గంటల వరకు నిర్వహించనున్న పరీక్షలను పటిష్టంగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు, లైజెన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పని చేసి పరీక్షలను సజావుగా, ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా జరిగేలా చూడాలని సూచించారు. పోలీసు శాఖ ప్రతి సెంటర్లో బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులు, వారి వెంట వచ్చే వారికి ఎలాంటి కొరత లేకుండా ఆయా పరీక్ష కేంద్రాల యాజమాన్యాలు అన్ని వసతులను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని చింతకొమ్మదిన్నె మండల పరిధిలో 04, చాపాడు మండల పరిధిలో 01, మరియు ప్రొద్దుటూరు పట్టణ పరిధిలో 01 పరీక్షా కేంద్రంతో కలిపి మొత్తం 06 కేంద్రాలను ఎంపిక చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వివరాలు జతచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్సెక్రటరీ, సెక్షన్ ఆఫీసర్లు, ఏపీపీఎస్సీ, లైజెన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, లైన్ అప్ డిపార్టుమెంట్లు (పోలీస్, మెడికల్, ఎపియస్ఆర్టిసి, ఎపియస్పిడిసియల్) శాఖల సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# న్యాయపోరాటం కొనసాగిసా.!

(మొదటి పేజీ తరువాయి)

ఇలాంటివి జరగకూడదు ఆమెఅన్నారు.సాక్షులు అనుమానంతో చనిపోతున్నారని ఇలాంటివన్నీ ఆగాలన్నారు. న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందని ఆ నమ్మకం నాకు ఉందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## ఏఎస్డబ్ల్యూఓ పై చర్యలు తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్



**జమ్మలమడుగు, మేజర్న్యూస్:** పట్టణంలోని ఎస్సీ హాస్టల్ నందు ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన డిగ్రీ విద్యార్థిని అక్షిత కుటుంబానికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వం అందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జమ్మలమడుగు ఏఐఎస్ఎఫ్ నాయకులు పీటర్ అరవింద్ సాంఘిక సంక్షేమ జిల్లా అధికారి సరస్వతి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షితమృతికి కారుకులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అదేవిధంగా సాంఘిక సంక్షేమ హాస్టల్ ను అధికారులు గాలికి వదిలేసి పార్ట్ టైం జాబ్ లాగా తమ ఉద్యోగాలు చేస్తున్నారని వారన్నారు గతంలో ఇలాంటి ఘటనలు అనేకం జరిగాయని అప్పుడే చర్యలు తీసుకుని ఉంటే ఈరోజు అక్షిత మృతి చెందేది కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ఏ ఎస్ డబ్ల్యూ ఓ పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనబడుతుందని వారన్నారు. వెంటనే ఏ ఎస్ డబ్ల్యూ ఓ గురు ప్రసాద్ నీ సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పవన్, జగన్, ఆదిత్య,శమీ,వాసు,నాని, దివాకర్,కౌశిత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు స్వచ్ఛాంద్ర స్వర్ణాంధ్ర ర్యాలీ



**లింగాల,మేజర్న్యూస్:** లింగాల హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛాంద్ర స్వర్ణాంధ్ర అవగాహన కార్యక్రమం పై దివ్యాంగుల విద్యాసహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పుడైతే మనం పరిశుభ్రంగా ఉంచుకుంటామో, అప్పుడే మన ప్రభుత్వ స్వప్నం సాకారమవుతుందని, స్వచ్ఛాంద్ర స్వర్ణాంధ్ర కార్యక్రమ విజయవంతానికి సమాజంలోని ప్రతి పౌరుడు పాటుపడినప్పుడే ప్రగతి సాధ్యమవుతుందని, పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు అకుంఠిత దీక్షతో మొక్కల పెంపకం, జీవవైవిధ్య పరిరక్షణకు కృషి చేయాలని పేర్కొన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన మానవహారంలో ఉపాధ్యాయులు విద్యార్థుల చే స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆ పనులకు గడువు.. 15 రోజులే!

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలోని 557 గ్రామపంచాయతీలలో పల్లె పండుగ కార్యక్రమం కింద 1,071 పనులను ప్రతిపాదించారు. వీటిని పూర్తి చేసేందుకు ప్రభుత్వం రూ.84.87 కోట్లను మంజూరు చేసింది. ఉపాధిహామీ పథకంలో మెటీరియల్ కాంపానెంట్ నిధులతో ఈ పనులు చేపట్టారు. ప్రారంభంలో పనులు జోరు గా ప్రారంభమైనప్పటికీ, ఆ తరువాత పనులు నత్తనడకగా సాగుతున్నాయి. ఈ పనులకు ఉపాధి హామీ నిధులు మంజూరవుతున్నప్పటికీ, పనులను పర్యవేక్షించి, సకాలంలో పూర్తి చేయాల్సిన బాధ్యత మాత్రం పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులకే ప్రభుత్వం అప్పగించింది. గతంలో వేజ్ కాంపానెంట్ నిధులతో పాఠశాలల ప్రహరీ గోడలు, శ్మశానాల నిర్మాణాలు, అదే విధంగా గ్రామస్థాయిలో ప్రభుత్వ భవనాల నిర్మాణాలు చేపట్టారు. అయితే కూటమి ప్రభుత్వం ముందుగా గ్రామాలలో మెటీరియల్ కాంపానెంట్ నిధులతో రహదారులు, సిమెంట్ కాలువలు, మిని గోకులాల పనులు చేపట్ట డానికి సిద్ధపడింది. అయితే సంక్రాంతిలోగా పనులు చేయాలని ముందుగా నిర్ణయించినప్పటికీ, అప్పటికి కనీసం 25 శాతం పనులు కూడా పూర్తికాలేదు. దీంతో ప్రభుత్వం ఈ పల్లెపండుగ పనులు మార్చిలోగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించింది. అయితే ఇప్పటి వరకూ 60 శాతం పనులు కూడా పూర్తికానట్లుగా తెలుస్తోంది. నిలిచిపోయిన బిల్లుల చెల్లింపు కడప జిల్లాలో ప్రతిపాదించిన 1,071 పనుల్లో నేటి వరకు 820 పనులు పూర్తయినట్లు తెలుస్తోంది. రూ.53.44 కోట్లు ఖర్చు చేసినట్లు సమాచారం. 53 పనులు ఇంకా ప్రారంభమే కాలేదని తెలుస్తోంది. 198 పనులు వివిధ దశలో ఆగిపోయాయి. అయితే దీనికి కారణం బిల్లుల చెల్లింపు జరగకపోవడమేనని స్పష్టంగా తెలుస్తోంది. వాస్తవానికి సంక్రాంతికి పూర్తి చేయాలని భావనతో గ్రామాలలో శాసనసభ్యులు, ఎంపిలు, ఇతర ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు చేశారు. పథకం ఆరంభంలో ప్రతివారం బిల్లుల చెల్లింపులు సక్రమంగా జరిగాయి. ఆ మేరకు పనులు కూడా వేగంగా సాగాయి. ప్రస్తుతం బిల్లుల చెల్లింపులు నిలిచిపోవడంతో చాలావరకు పనులు ఆగిపోయాయి. కేంద్రం నుంచి ఉపాధిహామీ పథకం నిధులు విడుదల కాకపోవడంతోనే బిల్లుల చెల్లింపు జరగడంలేదని అధికారులు చెబుతున్నా పూర్తయిన పనులకు రూ.43 కోట్ల వరకు బిల్లులు చెల్లించాల్సి ఉంది. 2024 డిసెంబర్ చివరి నుంచి బిల్లులు రాకపోవడంతో ఎక్కడికక్కడ పనులు పోయాయి. ఫలితంగా చాలాచోట్ల పనులు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. బిల్లులొచ్చే వరకు తిరిగి పనులు పునః ప్రారంభమయ్యే అవకాశం కనిపించడంలేదు. అయితే అధికారులు మాత్రం బిల్లులు త్వరగానే విడుదల వుతాయని, ఆందోళన అక్కర్లేదని చెబుతున్నారు. కాగా, పల్లె పండుగ కార్యక్రమం కింద చేపట్టిన పనులను ఈ ఏడాది మార్చి చివరికైనా పూర్తిచేయాలని ప్రభుత్వం స్పష్టమైన సూచనలు చేసింది. అయితే, పెండింగ్ బిల్లులు విడుదలైన తర్వాతే పనులు ప్రారంభిస్తామని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. దీంతో జాప్యం తప్పడం లేదు. ఇప్పటివరకు 60 శాతం పనులు పూర్తికాగా మిగిలినవి వివిధ దశల్లో నిలిచి పోయాయి. వీటిని త్వరితగతిన పూర్తి చేయించేందుకు పంచాయతీరాజ్ శాఖ అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే జిల్లా అధికారులు పెండింగ్ బిల్లుల కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపారు. మరో వారం రోజుల్లో నిధులు విడుదలవుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుంది. పెండింగ్ బిల్లులపై జిల్లా అధికారులతో అరా తీశారు. ఈమేరకు బిల్లులు చెల్లించాలి?.. పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు ఏమేరకు నిధులు అవసరం?.. ఎప్పటిలోపు పనులు పూర్తి చేయవచ్చు వంటి విషయాలపై ఉన్నతాధికారులు సమగ్ర సమాచారాన్ని కోరినట్లు తెలుస్తోంది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం నిధులు విడుదల చేసినట్లు తెలుస్తోంది. మార్చి చివరిలోపు పనులు పూర్తి చేయాల్సిందేనని జిల్లా యంత్రాంగానికి ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. దీంతో అధికారుల్లో ఆందోళన ప్రారంభమైంది. నిర్దిష్ట గడువు లోపు పనులు పూర్తి చేసేందుకు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. ఏది ఏమైనప్పటికీ పల్లె పండుగ పనుల బిల్లుల చెల్లింపు పై కూడా ప్రభుత్వం జాప్యం చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పెండింగ్ బిల్లులు చెల్లిస్తే కాంట్రాక్టర్ల పనులు చేసేందుకు ఆసక్తిగానే ఉన్నారు. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# దళిత గ్రూపులంటే అధికారులకు చిన్న చూపా?

**పోరుమామిళ్ల, మేజర్న్యూస్ :** కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రాజాసాహెబ్ పేట పంచాయతీ తిరువెంగలపురం గ్రామానికి చెందిన శ్రీనిధి గ్రూప్ని అష్ట కష్టాలు పెడుతున్న అధికారులు, పేద ప్రజలకోసం వెలుగు అనే కార్యక్రమం చేపట్టింది ప్రభుత్వం. డ్వాక్రా గ్రూప్ ల పేరుతో పేద ప్రజలకు లోన్ లు ఇవ్వటం మళ్ళీ తిరిగి వాటిని కట్టించుకుని మళ్లీ ఇవ్వటం ఇదే ప్రాసెస్ అయితే నిజంగానే ఆ వెలుగు కార్యక్రమం ద్వారా ఏదైనా ప్రజలకు సహాయం అందుతుందా అని అడిగితే మహిళలు చెప్పే మాట తిప్పి తిప్పి ఎండకు వానలకు చివరిగా కొంత డబ్బు అకౌంట్ లో వేసి పంపుతారు అని చెప్తున్నారు.6 నెలలుగా లోన్ కోసం ఆఫీస్ల చుట్టూ తిరుగుతూ ఉంటే 3 నెలల క్రితం బ్యాంక్కు పిలిచి లోన్ ఇస్తాము అని చెప్పటం జరిగింది. అయితే అంత సజావుగా సాగుతుంది అనుకొనే సమయంలో మీ బుక్లో ఎక్కువ డబ్బు లేదు అని చెప్పి మళ్లీ కొంత డబ్బు కట్టించుకున్నారు. ఆ తర్వాత కొద్ది రోజులకు లోన్ ఇవ్వటానికి ఒప్పుకున్నారు, మళ్లీ బ్యాంక్కు పిలిచారు మహిళల్ని అయితే బ్యాంక్కు వెళ్లి లోన్ అప్లికేషన్ పెట్టే ముందు మీకు లోన్ ఇప్పుడు ఇవ్వలేం ఎందుకంటే చివరి 3 నెలలుగా మీరు లోన్ కట్టలేదు అవి ఈ 3 నెలల్లో కట్టుకోండి 3 నెలల తర్వాత ఇస్తాము అని చెప్పి వెనక్కి పంపించారు, అయితే సరిగ్గా మూడు నెలల క్రితం లోన్ కోసం బ్యాంక్కు వెళ్తే మీరు కట్టాల్సిన మూడు నెలల లోన్ డబ్బును మేము ఇవ్వబోయే లోన్లోకి తీసుకొని మిగిలిన డబ్బు అకౌంట్లో వేస్తాము అని చెప్పారు. అయితే ఇప్పుడు మాట మార్చి మీరు మరో మూడు నెలలు కట్టాల్సిందే మూడు నెలల తర్వాత మళ్లీ రండి లోన్ ఇస్తాము అని అంటున్నారని మహిళలు వారి బాధను చెప్పుకుంటున్నారు , అసలు ఎవరిని నమ్మాలో తెలియని మహిళలు ఎండలకు బాధతో ఇంటికి వెను తిరిగారు.పైగా గత 7 సంవత్సరాలుగా లోన్ తీసుకుంటున్న మహిళ ఆధార్ కార్డ్ లో అడ్రస్ మార్చాలని అవి మారే వరకు లోన్ ఇవ్వము అని చెప్తున్నారు . అడ్రస్ ప్రూఫ్ గా రేషన్ కార్డ్ పెట్టుకోమని అడిగితే రేషన్ కార్డ్ తీసుకోము అడ్రస్ ప్రూఫ్ గా భావించము అని మహిళల్ని తప్పు దోవ పట్టించబోయారు. పోరుమామిళ్ళ మండలం తిరువెంగలాపురం కి వెలుగు సీ సి గా పనిచేస్తున్న రహీం. గత 18 ఏళ్లుగా ఈ గ్రూప్ ఉన్నా ఇన్ని సంవత్సరాలుగా 50 వేల కు మించి లోన్ ఇవ్వటం లేదు లక్ష వరకు రుణ మాఫీలు లేదా వడ్డీ తిరిగి ఇచ్చే అవకాశాలు ఉన్నాయి కదా లక్ష ఇప్పించండి అని మహిళలు అడిగితే రూల్స్ ఒప్పుకోవు అని మభ్యపెడుతూనే ఉన్నారు అధికారులు.పై అధికారులకు తమ సమస్యలను చెప్పుకోవటానికి అధికారులుల్లో ఎవరికి కంప్లైంట్ ఇవ్వాలో తెలియక 6 నెలలుగా బ్యాంకుల చుట్టూ ఆఫీస్ ల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు మహిళలు. పైగా కూలీ చేసుకొనే మహిళలు దళిత మహిళలే అవ్వటం ఇంకా బాధాకరం.కనీసం మీడియా పరం గా తమ బాధను చెప్పుకుంటే ఏదో అధికారి వారి బాధను పట్టించుకోని సాయం చేయకుండా పోతారా అని ఈ మహిళల చిన్న ఆశ. అధికారులు పట్టించుకుంటారా లేదావేచి చూడాల్సి ఉంది.

# ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలకాలని ర్యాలీ



**ముద్దనూరు, మేజర్న్యూస్:** సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలకాలని తెలుపుతూ ముద్దనూరులో ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ప్లాస్టిక్ వినియోగం వల్ల ఎన్నో అనర్థాలు కలుగుతాయని విసిదీకరించడం జరిగింది. ముద్దనూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందని, ముద్దనూరు ఈవోపీఆర్డి వీరభద్రుడు, ముద్దనూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ నరసింహులు, ఏపిఎం అపర్ణ తదితరులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి నర్సింలు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీని నిర్వహించి పాత బస్టాండ్ వద్ద ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టి అవగాహన కల్పించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అంగన్వాడీ టీచర్లు, ఆనిమేటర్లు, డ్వాక్రా గ్రూప్ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొనడం జరిగిందని తెలిపారు.

## విద్యార్థులు చదువులపై దృష్టి ఉంచి ఉన్నత చదువులు చదవాలి



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని సెంటెన్స్ స్కూల్లో పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు కేపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోల ప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు చేతులమీదుగా విద్యార్థులకు పెన్నులు, అట్టలు, కామ్ బాక్స్ లు విద్యా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి పరీక్షలు బాగా రాసి ఫస్ట్ మార్కులు సాధించాలన్నారు. ఫస్ట్ మార్కులు సాధించడంతో పాఠశాలకు, తల్లిదండ్రులకు ,గ్రామానికి మంచి పేరు వస్తుందన్నారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రతి ఒక్కరూ పరీక్షలకు వెళ్లేటప్పుడు నీళ్ల బాటలు తీసుకొని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది ప్రసాద్ యువసేన తదితరులు పాల్గొన్నారు.

## యుసిఐఎల్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందజేసిన జి.యం సర్కార్




**వేముల, మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని స్థానిక తుమ్మలపల్లి వద్ద ఉన్నటువంటి యూరేనియం ప్రాజెక్టు ఆధ్వర్యంలో గత సంవత్సరం ఎస్ఎస్‌సిలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రతిభా పురస్కారాలను ప్రాజెక్టు జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్ అందజేశారు. శనివారం ఉదయం యుసిఐఎల్ కార్పొరేట్ సామాజిక బాధ్యత క్రింద పరిసర గ్రామాలు తుమ్మలపల్లి, మబ్బుచింతలపల్లె, భూమయ్యా గారి పల్లె, రాచకుంట పల్లె, వేల్పుల, కనం కొట్టాల, కనం పల్లె గ్రామాలోని విద్యార్థులు గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మంచి ప్రతిభ కనబర్చిన 14 మంది విద్యార్థిని, విద్యార్థులకు ప్రాజెక్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉన్నత చదువుల కొరకు ప్రతిభ పురస్కారాలు జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. మొదటి ప్రతిభ పురస్కారం క్రింద రూ.19,200లు, రెండవ ప్రతిభ పురస్కారం క్రింద రూ.16 800లు, చెక్ రూపంలో విద్యార్థిని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్, డిజియం శ్రీకాంత్, డిజియం మతివాన్, పర్సనల్ మేనేజర్ ప్రదీప్ నాయక్, అడిసినల్ సూపరింటెండెంట్ రాజేష్, సి యస్ ఆర్ కో ఆర్డినేటర్ గంగిరెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి శాశ్వత కళ్యాణ మహోత్సవానికి రూ.100116లు

### మఠం ఫిట్‌పర్సన్ శంకర్ బాలాజీ



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన త్రికాలజ్ఞాని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం నందు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి శాశ్వత కళ్యాణ ఉభయ దాతలకు ఆహ్వానం పలుకుతున్నట్లు మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. మాత గోవింద మాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల మాస కళ్యాణ మహోత్సవమునకు ప్రతినెల శుద్ధ ద్వాదశి రోజున నిర్వహించినట్లు వారు తెలిపారు.ఈ కళ్యాణ మహోత్సవంలో శాశ్వత చందాదారులకు రూ. 1,00, 116 లు నిర్ణయించడం జరిగిందని అన్నారు. భక్తులు శాశ్వత ఉభయ దాతలు చేరుటకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం పేరుమీద డిడి చెల్లించి శాశ్వత ఉభయ దాతలుగా చేరి స్వామి కృపకు పాత్రులు కాగలరని నేరుగా గాని మఠం సిబ్బంది ద్వారా చెల్లించి రసీదు పొందగలరు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అకౌంట్ నెంబర్ 19129001646 ఐఎఫ్‌సి కోడ్ ఎపిజిబి 0002033, స్టేట్ బ్యాంక్ అకౌంట్ నెంబర్ 30830543596 ఐఎస్‌సి కోడ్ ఎస్‌బిఐ012672, యూనియన్ బ్యాంక్ అకౌంట్ 286110100004137ఐఎఫ్‌సి కోడ్ యుబిఐఎన్ 0828611 భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్యలు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు పెన్నుల వితరణ




**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయి చైతన్య విద్యాసంస్థల కరస్పాండెంట్ నారాయణరెడ్డి సహకారంతో పులివెందుల తాలూకా వైసిపి యువజన విభాగం అధ్యక్షుడు వి. రామ్‌లక్ష్మణ్ రెడ్డి విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో శనివారం 10 వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు బాగా రాయాలనే ఉద్దేశంతో పులివెందులోని గవర్నమెంట్ ప్రవేట్ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పెన్నులు అందించడం జరిగింది అనంతరం చైతన్య జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ నారాయణరెడ్డి,రామ్ లక్ష్మణ్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డిలు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి ప్రతిభ చూపాలని విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని కోరుకున్నారు పదో తరగతి విద్యార్థులు కోసం పెన్నులు వితరణ చేసిన సాయి చైతన్య విద్యా సంస్థల కరస్పాండెంట్ నారాయణ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పులివెందుల తాలూకా వైసిపి యువజన విభాగం నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర పై ప్లే కార్డ్స్‌తో ర్యాలీ

### ఎంపిడీఓ మహబూబ్ బీ పిలుపు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కలసపాడు గ్రామ పంచాయితీ నందు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారణపై ప్రభుత్వ ఆదేశాల మేరకుఎంపీడీవో మహబూబ్ బీ ఆధ్వర్యంలో శనివారం కలసపాడు గ్రామం లో అన్ని శాఖల ఉద్యోగులు అధికారులు సిబ్బంది డోర్ టు డోర్ వెళ్లి అవగాహన కార్యక్రమం, నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా సింగల్ యూస్ ప్లాస్టిక్ పై షాపు ల యజమానులకు ప్లాస్టిక్ వాడే వాళ్లకు అవగాహన కార్యక్రమం, నిర్వహించారు స్వచ్ఛ గ్రామ సభ, ప్లే కార్డ్స్ తో ర్యాలీ మరియు మానవహారం నిర్వహించ డమైనది ఈ కార్యక్రమంలో కలసపాడు ఎంపిడీవో మహబూబ్ బీ పిలుపు మేరకు ఈఓపీఆర్‌డి మురళీమోహన్ వెలుగు ,,ఏపీఎం సుబ్బరాయుడు, ఉపాధి హామీ ఏపీఓ శివ శంకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి సృజన ఉపాధ్యాయులు విద్యార్థులు, అంగన్వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు, క్లాప్ మిత్ర, క్లాప్ షెడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్ల వల్ల పర్యావరణానికి పెనుముప్పు




**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** ప్లాస్టిక్ కవర్లు, సంచులు వాడడం వల్ల పర్యావరణానికి పెనుముప్పు పొంచి ఉందని , అందువల్ల ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించాలని ఎంపీడీవో వెంగమునిరెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఎంపీడీవో వెంగమునిరెడ్డి మండల కేంద్రంలోని పలు దుకాణాలు, పలు ఇండ్లకు వెళ్లి ప్లాస్టిక్ కవర్లు వాడడం వల్ల కలిగే నష్టాలు, తడి చెత్త, పొడి చెత్త ఆవశ్యకత, పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. అనంతరం స్వచ్ఛభారత్ ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో మల్లికార్జున, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, ఇన్చార్జి ఇవో పిఆర్‌డి సురేష్ బాబు, పంచాయతీరాజ్ ఏఈ సుధీర్, గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడి, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ , వెలుగు,మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో జిల్లా ఎస్పీ



**కడప - మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం సామాజిక బాధ్యత అని, పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటాం దైనందిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించవచ్చని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద ఉన్న స్టేడియం పరిసరాలను జిల్లా ఎస్పీ పాల్గొని పారలు, గునపం చేతబట్టి స్వయంగా శుభ్రపరిచారు. అనంతరం మొక్కనునాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు క్రమశిక్షణతో ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా అందరికి స్ఫూర్తి కలిగిస్తుందని, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య, ఏ.ఆర్ డీఎస్పీ కె.శ్రీనివాసరావు, ఆర్.ఐ లు ఆనంద్, టైటస్, శివరాముడు, శ్రీశైల రెడ్డి, వీరేష్, ఆర్.ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: సీఐ




**కడప - మేజర్‌న్యూస్:** బంగారు భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని యువత మత్తు పదార్థాలు, దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని కడప వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.రామకృష్ణ సూచించారు. శనివారం జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కడప నగరం లోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.రవీంద్రనాథ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## వైభవంగా గ్రామోత్సవం



**బద్వేల్ టౌన్, మేజర్ న్యూస్:** స్థానిక బద్వేలు పట్ల ముని లక్ష్యం పాలెం గ్రామం నందు వెలిసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అంగరంగ వైభవంగా ఏనుగు వాహనం మీద బ్రహ్మోత్సవాన్ని నిర్వహించారు అందులో భాగంగా ముందుగా అంగరంగ వైభవంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం బద్వేల్ మండలంలోని లక్ష్మీ పాలెం గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏడవ రోజు శ్రీవారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు శ్రీ భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి కళ్యాణ అనంతరం స్వామివారిని ఏనుగు వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు.

## ఉరుసు ఉత్సవంలో ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి



**పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని మొయిల్ల కాలువలో, శనివారం ఉరుసు ఉత్సవంలో కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఎద్దుల పోటీలను ప్రారంభించి, ఔత్సాహికులను ఉత్తేజపరిచారు.. తరువాత ఆయన స్థానిక టిడిపి నాయకుల ఇళ్లకు వెళ్లి తేనీటి విందు స్వీకరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎస్పిజిఆర్, టిడిపి నాయకులు టిడిపి నాయకులు అన్నమయ్య, రాళ్లపల్లి శ్రీనివాసులరెడ్డి, పాత సంగటిపల్లి వెంకట సుబ్బారెడ్డి, చంద్ర ఓబుల్ రెడ్డి, తుమ్మలూరు ఈశ్వర్ రెడ్డి, మొయిళ్ళ కాలువ రవీంద్ర, దర్బార్ పాల్గొన్నారు.

# పదిలో అగ్రస్థానమే లక్ష్యం

### సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి - పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

### డీఈఓ డాక్టర్ షేక్ షంషుద్దీన్



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: జిల్లాలో సోమవారం నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలలో ఎటువంటి అవినీతి లేకుండా పారదర్శకంగా నిర్వహించేందు యంత్రాంగం చర్యలు చేపట్టింది. జిల్లాలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు తీసుకుంటున్న చర్యల పైన **సూర్య మేజర్‌న్యూస్** డిఈవో డాక్టర్ షేక్ షంషుద్దీన్‌ను ప్రత్యేక ఇంటర్వ్యూ నిర్వహించింది.

**డీఈఓ :** జిల్లావ్యాప్తంగా 593 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 27,800 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలను రాస్తున్నారు.

**మేజర్‌న్యూస్:** ఇందులో 14,330 మంది బాలురు, 13,470 మంది బాలికలున్నారు.?

**మేజర్‌న్యూస్:**ఎన్ని పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. నిర్వహణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

**డీఈఓ :** ఈనెల 17 నుంచి జిల్లా వ్యాప్తంగా 161 పరీక్షా కేంద్రాల్లో పదోతరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాం. ఇందుకోసం ఇప్పటికే పలుమార్లు అధికారులతో సమావేశం నిర్వహించి నిర్వహణపై సూచనలు, సలహాలను ఇచ్చాం.

**మేజర్ న్యూస్:** ఎలాంటి ఫలితాలను అంచానా వేస్తున్నారు.

**డీఈఓ :** పదోతరగతి ఫలితాల్లో వైఎస్ఆర్ జిల్లాకుపదోతరగతి ఫలితాల్లో మన జిల్లా అగ్రస్థానం సాధించడమే లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ కసరత్తు ప్రారంభించిందని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ షంషుద్దీన్ స్పష్టం చేశారు. ఇందుకోసం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం తో పాటు ప్రత్యేక ప్రణాళికతో ముందుకువెళ్తున్నట్లు అయన తెలిపారు. ఇటీవల ప్రీఫైనల్ పరీక్షలను పూర్తి చేశామని, అందులో వెనుక బడిన వారిపై ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అయన తెలిపారు. పది ఫలితాలపై ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను పంచుకున్నారు.

**మేజర్‌న్యూస్ :** చక్కటి రికార్డు ఉంది. గతంలో పలుమార్లు రాష్ట్రంలోనే నంబర్ 1 స్థానంలో నిలిచింది. ఈ యేడాది కూడా నంబర్ వన్ గా నిలిచేందుకు కృషి చేస్తున్నారు.

**డీఈఓ:** పదో తరగతి ఫలితాలు మెరుగు పరిచేందుకు కృషి చేస్తున్నామన్నారు.

**మేజర్‌న్యూస్ :** ఫలితాల మెరుగునకు ఎలాంటి చర్యలు చేపట్టారు?

**డీఈవో :** ప్రత్యేక చర్యలు చేపట్టాం. ప్రతిరోజూ విద్యా శాఖ అధికారుల పర్య వేక్షణతో పాటు సిలబస్ సకాలంలో పూర్తి చేయడం, ప్రీఫైనల్ పరీక్షల ఫలితాల ఆధారంగా పాఠశాల విద్యార్థుల స్థాయిని అంచనా వేసి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించేలా మార్గనిర్దేశం చేశాం. విద్యార్థులు ఎలా చదువుతున్నారో నిత్యం ఉపాధ్యాయుల ద్వారా ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నాం.

**మేజర్ న్యూస్:** కేంద్రాల్లో సౌకర్యాల గురించి...

**డీఈఓ :** ఇప్పటికే పరీక్షా కేంద్రాలను గుర్తించి, కేంద్రం లో విద్యార్థులకు సౌకర్యాలు ఏర్పాటు చేశాం. మాస్కో పీయింగ్కు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాం.

**మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంత విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

**డీఈఓ :** గ్రామీణ, దూర ప్రాంత విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా అధికారులు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించారు. పరీక్ష రాసే విద్యా ర్థులు తమ హాల్ టికెట్ చూపించి బస్సులో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు.జిల్లాలో ఎన్ని సమస్యాత్మక కేంద్రాలను గుర్తించామన్నారు. జిల్లావ్యాప్తంగా ఆరు పరీక్షా కేంద్రాలను సమ స్యాత్మక కేంద్రాలుగా గుర్తించాం. ఇందులో కమలాపురం, బి.మఠం, బి.కోడూరు, కొండాపురం, వేంపల్లి, సింహాద్రిపురం జిల్లా పరిషత్తు హైస్కూల్ను గుర్తించాము. వీటిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాం ? పరీక్షల విధుల్లో ఎంతమంది స్క్వాడ్ బృందాలు, ఉపాధ్యాయులు పాల్గొంటున్నారు జిల్లా వ్యాప్తంగా 161 పరీక్షా కేంద్రాల్లో 1300 మంది ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్లుగా బాధ్యతలు నిర్వహించనున్నారు. వీరితో పాటు 161 మంది ఛీఫ్ సూపరింటెండెంట్లు, 161 మంది డిపార్టుమెంట్ ఆఫీసర్లను నియమించామన్నారు.

## స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్రపై లింగాల హైస్కూలు విద్యార్థుల ర్యాలీ

**లింగాల, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్చాంధ్ర స్వర్ణాంధ్ర అవగాహన కార్యక్రమం పై లింగాల హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దివ్యాంగుల విద్యాసహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పుడైతే మనం పరిశుభ్రంగా ఉంచుకుంటామో, అప్పుడే మన ప్రభుత్వ స్వప్నం సాకారమవుతుందని, స్వచ్చాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమ విజయవంతానికి సమాజంలోని ప్రతి పౌరుడు పాటుపడినప్పుడే ప్రగతి సాధ్యమవుతుందని, పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు అకుంఠిత దీక్షతో మొక్కల పెంపకం, జీవవైవిధ్య పరిరక్షణకు కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మానవహారంలో ఉపాధ్యాయులు విద్యార్థులచే స్వచ్చాంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములలో కనిపించని స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్ర

### ఫొటోలకోసం ఇలావచ్చి అలా వెళ్లిపోయిన అధికారులు




**వేముల మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద్ర కార్యక్రమం వేముల లో కనిపించ లేదు. శనివారం ఉదయం వేముల మండలం లోని వేములలో స్థానిక సచివాలయం యందు స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద్ర కార్యక్రమం లో భాగంగా డ్వాక్రా మహిళలతో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ర్యాలీని ఏపీఎం ఆంజనేయులు, ఈ.ఓ.ఆర్.డి పద్మావతి ఆధ్వర్యంలో కార్యక్రమంను నిర్వహించారు. అయితే ఈ కార్యక్రమం లో ప్రజలు ప్రజా ప్రతినిధులు డ్వాక్రా మహిళలు ఎక్కడ కనిపించ లేదు అధికారులు అయితే ఫోటో కోసం అల వచ్చి ఇలా వెళ్ళిపోయారు.ఈ కార్యక్రమంను 10 నిమిషాలలో అధికారులు ముగించడము ఏంటో అని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం గ్రామాల పరిశుభ్రతకు పారిశుద్ధ్య అంశాలపై డ్వాక్రా మహిళలకు అవగాహన పెంపొందించడం జరుగుతుంది. అయితె వీటిని అమలు చేయాల్సిన అధికారులు మాత్రం ఫోటో కోసం అల వచ్చి ఇలా వెళ్లిపోతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ను ప్రజలలోకి తీసుక పోకుండా అధికారులే నిర్వీర్యం చేయడం తో ప్రజలు ఆశ్చర్యపోతున్నారు.వేముల అనేది మండల హెడ్ క్వార్టర్ అక్కడ కూడా ఈ కార్యక్రమం ను అధికారులు సమయ పాలన పాటించకుండా,కార్యక్రమం ను విజయ వంతం చేయక పోవడం తో పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నారు.ఇప్పటికీ అయిన పై స్థాయి అధికారులు ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు అమలు సక్రమం గా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.మొత్తం మీద అయితే వేములలో కనిపించని స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద్ర కార్యక్రమం,ఈ కార్యక్రమంలో ఫొటోలకోసం అల వచ్చి ఇలా వెళ్లిపోయిన అధికారులు.ఈ కార్యక్రమం లో ఈ.ఓ.ఆర్.డి పద్మావతి, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు జ్యోతి, జైపాల్, హరికృష్ణ, గంగరాజు, నాగేశ్వరి, పంచాయతీ కార్యదర్శి అల్లూరయ్య, అంగన్వాడి టీచర్లు, ఆయాలు,డ్వాక్రా మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే మనం పర్యావరణాన్ని కాపాడుకుందాం

### ఎమ్మెల్యే పుత్తాకృష్ణ చైతన్య రెడ్డి




**కమలాపురం, మేజర్‌న్యూస్ :** భవితరాల భవిష్యత్తు బాగుండాలంటే మనం అందరమూ ప్లాస్టిక్ కవర్లు బ్యాగులు వాడటం ఎప్పుడైతే నిషేదిస్తాము ఆ రోజు నుంచే మన పర్యావరణం బాగుంటుందని ఎమ్మెల్యే కృష్ణ చైతన్యరెడ్డిఅన్నారు.పంచాయతీలోస్వర్ణాంధ్ర-స్వచ్చాంధ్ర' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి ప్రారంభించారు. ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఈ కార్యక్రమంలో భాగస్వామి అయ్యేలా చూడాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ బ్యాగులు, కవర్లు వాడటం నిషేధించాలని అన్నారు. ప్లాస్టిక్ భూమిలో కుళ్లిపోదని దానివల్ల పర్యావరణం పాడవుతుందని అన్నారు. ప్లాస్టిక్ కవర్లు ,బ్యాగులు వాడటం వల్ల క్యాన్సర్ వ్యాధి వస్తుందని అన్నారు. కమలాపురం పంచాయతీ పరిధిలో ప్లాస్టిక్ కవర్లు, బ్యాగులు ఉపయోగించడందాదాపు నిషేధించారని, కొద్ది నెలల్లో పూర్తిగా ప్లాస్టిక్ కవర్లు నిషేధించి ప్లాస్టిక్ రహిత కమలాపురంగా తీర్చిదిద్దాలన్నారు. త్వరలో కమలాపురం నియోజకవర్గ మొత్తం కూడా ప్లాస్టిక్ కవర్లువాడకాన్ని నిషేధించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే రోడ్లమీద ఉండే టీ హొటల్లో, షాపుల్లో, టిఫిన్ సెంటర్లలో ఉండే యజమాలను కూడా చైతన్యవంతులు ఎవరు కూడా ప్లాస్టిక్ కవర్లు, బ్యాగులు వాడకూడదని దాని వల్ల కలిగే ఇబ్బందులను తెలియజేశారు.ప్రభుత్వ కార్యాలయాలను అందంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతో పాటు ఫైళ్లను, ఫర్నీచర్‌ను క్రమ పద్ధతిలో ఉంచుకోవాలని సూచించారు. కాలుష్యం లేని పర్యావరణం, ఘన వ్యర్థాల సక్రమ నిర్వహణ, స్వచ్ఛమైన నీటి వనరులు, ఇళ్లు, అపార్టుమెంట్లు, కాలనీ, గ్రామాలు అన్నీ పరిశుభ్రంగా ఉండేలా అక్కడి వారిని భాగస్వాముల్ని చేయాలన్నారు. పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలు, గుడులు, గోపురాలు, చర్చిలు, మసీదులు, పరిశ్రమల్లోను దీనిని అమలు చేయాలనే ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ పగడాల జగన్నాథ్, అధికారులు, మండల తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టు వస్త్రాలు సమర్పించిన ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:**పోరు మామిళ్ల పట్టణం రంపాడు రోడ్డులో ఉన్న కోటపోలేరమ్మ తిరుణాల సందర్భంగా ప్రతి సంవత్సరం ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు తులసి సుధాకర్ వారి ధర్మపత్ని లక్ష్మీ సుప్రజ ఇంటి నుండి అమ్మవారికి కట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తులసి సుధాకర్ కుటుంబ సభ్యులు మరియు కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## పక్కా గృహాలకు అదనపు ఆర్థిక సహాయం

### ఎంపీడీవో వెంకటరమణారెడ్డి

**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద అసంపూర్తిగా నిలిచిపోయిన పక్కా గృహాలకు బిసి ఎస్సి ఎస్టి లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటరమణారెడ్డి తెలిపారు ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని వీలైనంత తొందరగా పక్కా గృహాల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలన్నారు బిసి, ఎస్సి లబ్ధిదారులకు రూ 50 వేలు ఎస్టీ లబ్ధిదారులకు రూ 75,000 వేలు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించడం జరుగుతుందన్నారు లబ్ధిదారులు అదనపు ఆర్థిక సహాయం పొందేందుకు గ్రామ సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ హౌసింగ్ ఏఈ ని సంప్రదించాలన్నారు.

# రోగుల సౌకర్యార్థం కోసం బస్ షెల్టర్లను ప్రారంభం

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి






పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలో ఉన్న ఏరియా ఆసుపత్రిని కడప రోడ్డులోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలోనికి మార్చడం వల్ల ప్రతిరోజు నిత్యం వందల మంది రోగులు, రోగులతో పాటు వచ్చే సహాయకులకు మెడికల్ కాలేజ్ నందు బస్ షెల్టర్లు లేక చాలా ఇబ్బందులు పడటం జరుగుతోంది. ఇటీవల మెడికల్ కాలేజ్ ఆసుపత్రిని సందర్శించిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి దృష్టికి అక్కడి రోగులు మరియు సిబ్బంది బస్సు షెల్టర్లు లేవని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రోడ్డుకు రెండు వైపులా బస్సు షెల్టర్లను నిర్మించాలని శాసనమండలి సభ్యులు కోరడం జరిగింది. జిల్లా కలెక్టర్ రోడ్డుకు రెండు వైపులా బస్సు షెల్టర్ ల నిర్మాణం కొరకు 19 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని, రోడ్డుకు రెండు వైపులా బస్ షెల్టర్లు నిర్మించామని, ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం బస్ షెల్టర్లు నిర్మాణం చేపట్టిన జె ఎం జె కన్స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్లు ఎస్ నరసింహారెడ్డి మరియు మల్లెల శ్రీనివాసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మోపురి దేవాలయం చైర్మన్ ఓ. వెంకట రమణారెడ్డి , తొండూరు మాజీ మండల అధ్యక్షుడు శ్రీ రమణారెడ్డి , కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి , బి జె పి నాయకుడు శ్రీ భాను ప్రకాష్ దిద్దె కుంట చలమా రెడ్డి , గంగిరెడ్డి , తాళ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి , ఎమిరెడ్డి కృష్ణారెడ్డి, రాజా రెడ్డి , జ్ఞానేశ్వర్ నాయుడు , యేసు , బస్సు షెల్టర్ కాంట్రాక్టర్లు ఎస్. నరసింహారెడ్డి , మల్లెల శ్రీనివాసులు, పులివెందుల ఆర్ %డ%బి ఈ ఈ ఎం కె మాధవి ,డి ఈ జగదీశ్వర్ రెడ్డి, ఆర్ బి అధికారులు మరియు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



## మానవతా సంస్థకు బాడీ ఫ్రిజర్లు వితరణ

చెన్నూరు మేజర్ న్యూస్: మండల ప్రజల అవసరార్థం మరణించిన వారి కోసం బాడీ ఫ్రిజర్ బాక్స్ చెన్నూరుకు చెందిన ముసలయ్య గారి ఓబుల్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమార్తెలు ఓబులమ్మ,సౌజన్యలు బాడీ ఫ్రిజర్ బాక్స్ మానవత సేవా సంస్థ సభ్యులకు వితరణగా అందజేశారు.అదే విదంగా చెన్నూరు గ్రామానికి చెందిన రెడ్డి రమణమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు సుబ్బరాయుడు, శ్రీనివాసులు,చిన్న( ఆర్ఎస్ ఆర్ బ్రిక్స్) వారు వారి అమ్మ జ్ఞాపకార్థం మానవతా సేవా సంస్థకు బాడీ ఫ్రిజర్ బాక్స్ లను వితరణగా అందచేశారు.ఈ కార్యక్రమంలో సేవా సంస్థ సభ్యులు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి,పాలకొండ రెడ్డి,ఆవుల బసిరెడ్డి,ఆటో బాబు పాల్గొన్నారు.

## కాశీనాయన క్షేత్రంలో కూల్చిన భవనాలను పరిశీలించిన బిజెపి నాయకులు



కాశీనాయన క్షేత్రంలో కూల్చిన భవనాలను పరిశీలించిన బిజెపి నాయ కులుపోరుమామిళ్ల మేజర్ న్యూస్. కాశి నాయన జ్యోతి భవనాలను కూల్చిన పద్ధతి సరైంది కాదని బిజెపి నాయకులు పేర్కొన్నారు. ఫారెస్ట్ అధికారులు పడగొట్టిన భవనాలను శనివారం బిజెపి నాయకులు పరిశీలించారు. అనం తరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబీసీ మోర్చా నా రోజు రమణాచారి మాట్లాడుతూ ఇది భక్తుల మనోభావాలకు సంబంధించిన సున్నితమైన విష యం కావున సంయమనం పాటించాలన్నారు. కడప జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రస్తుత మార్క్ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరీ కలిసి కేంద్ర అటవీశాఖ మాత్యులుతో మాట్లాడడం జరిగిందన్నారు. త్వరలో ఈ విషయంపై పరిష్కార మార్గం లభిస్తుందన్నారు. కాశి నాయన జ్యోతిక్షేత్రం భక్తులకు కొంగు బంగారం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం కన్వీనర్ భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షుడు నాగేంద్ర, నాయ కులు బ్రహ్మయ్య, మోహన్‌రెడ్డి, గురుశేఖర్, సుధాకర్ రెడ్డి, సంజీవరెడ్డి, కుప్పాల నరసింహులు, వెంకటసుబ్బయ్య, మనోహర్‌రెడ్డి, వెంకట రమణారెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.





## పోలేరమ్మకు కానుకలు సమర్పించిన సీఐ, ఎస్సై

పోరుమామిళ్ల మేజర్ న్యూస్

పోరుమామిళ్ల పట్టణంలోని రంపాడు రోడ్డులో పోలేరమ్మ జాతర గ్రామోత్సవం శుక్ర, శని, ఆదివారాలలో జరగనుంది. ప్రతి సంవత్సరం పోలేరమ్మ జాతర అనవాయితీగా జరుగుతుంది. శనివారం గ్రామోత్సవంలో భాగంగా అమ్మ వారికి తొలి చీరను స్టేషన్ తరపున పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ నుండి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఎస్సై కొండారెడ్డి, సిబ్బంది మరియు ఆలయ కమిటీ వారు బ్యాండ్ మేళాలతో ఊరేగింపుగా వెళ్లి సమర్పించడం జరిగింది. అనంతరం అమ్మ వారిని దర్శించుకొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎస్.కె.ఆర్. మహిళా డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ కార్యక్రమంలోభాగంగా కళాశాల యందు పరిసరాలను శుభ్రం చేసి మొక్కలు నాటడం జరిగింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు కళాశాలలోని విద్యార్థినులు మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు అందరూ కళాశాల ప్రాంగణం శుభ్రం చేయుట మరియు మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రతినెల మూడవ శనివారం జరపవలెనని ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఫలితంగా కోటిరెడ్డి మహిళా కళాశాలలో ప్రతినెల మూడవ శనివారంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది అందులో భాగంగా అన్ని డిపార్ట్మెంట్ల నుండి స్టాఫ్ మరియు విద్యార్థినులు నాన్ టీచింగ్ స్టాఫ్ అందరు పాల్గొన్నారు ప్రిన్సిపల్ వేమల సలీం భాషా గారితో కలిపి మొక్కలను నాటడం జరిగింది తద్వారా కాలేజీ ఆవరణంలో పచ్చదనాన్ని పెంచవచ్చని ప్రిన్సిపాల్ గారు మరియు డిపార్ట్మెంట్ హెడ్ సుబ్రహ్మణ్యం గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల చేత మొక్కలను నాటించడమే కాకుండా నాటిన మొక్కలను నీరు పోసి కాపాడి పెంచవలసిన ఆవశ్యకతను గురించి తెలియజేశారు.

## మండలంలో పెట్రోలు, డీజిల్ నిక్షేపాల కోసం తవ్వకాలు

యర్రగుంట్ల మేజర్ న్యూస్ శనివారం ఓఎన్జీసీ సంస్థ ఆధ్వర్యంలో పెట్రోలు, డీజిల్ నిక్షేపాల కోసం బోర్ల తవ్వకాలు చేపట్టారు. ప్రస్తుతం యర్రగుంట్ల మండలంలోని హనుమనగుత్తి, నిడ్జి, కదిరివారి పల్లె తదితర ప్రాంతాల్లో శాటిలైట్ ద్వారా నిర్ధారించిన పాయింట్లలో ఆయిల్ నిక్షేపాలు కనుగొనేందుకు బోరు బావుల తవ్వకాలు ప్రారంభించారు. తహశీల్దార్ మాట్లాడుతూ కలెక్టర్ అనుమతులతో బోర్ల తవ్వకాలు చేపడుతున్నారని తెలిపారు.



## ఆదర్శ మున్సిపాలిటీగా యర్రగుంట్ల మారాలి : కమిషనర్

యర్రగుంట్ల మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ పి. శేష ఫణి అన్నారు. ఈమేరకు ఆయన శనివారం కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం కమిషనర్ మీడియాతో మాట్లాడుతూ....ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో శుభ్రతపై చైతన్యం పెంచే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ మార్చి నెల ప్రత్యేకంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై దృష్టి సారించామని, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్రమైన నష్టం జరుగుతుందని, దీని ప్రభావం భవిష్యత్తులో మరింత ప్రమాదకరంగా మారుతుందని హెచ్చరించారు. ప్రజలందరూ పునర్వినియోగ పదార్థాలను వాడడం అలవర్చుకోవాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలని సూచించారు. ఇంట్లో ఉండే చెత్తాచెదారాన్ని మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని, వ్యక్తిగతంగా పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్య సమస్యలు తగ్గించుకోవచ్చని వివరించారు. శుభ్రత కేవలం ప్రభుత్వ విధానం మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరి బాధ్యత కావాలని




ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యర్రగుంట్ల నగర పంచాయతీ సిబ్బంది, అన్ని సచివాలయ వార్డు పర్యావరణ కార్యదర్శులు, ఇతర సచివాలయ సిబ్బంది, ఆర్పీలు, స్వయం సహాయక సంఘాల గ్రూప్ మెంబెర్స్, మున్సిపల్ కార్మికులు , ప్రజలు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఐటీ విభాగం ప్రధాన కార్యదర్శిగా మాచిరెడ్డి నిరంజన్ రెడ్డి

వేంపల్లి మేజర్‌న్యూస్: వైయస్సార్సీపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఐటీ విభాగం ప్రధాన కార్యదర్శిగా మాచిరెడ్డి నిరంజన్ రెడ్డిని నియమించారు. నిరంజన్ రెడ్డి వేంపల్లి మండలం లోని గిడ్డింగ్ వారి పల్లకి చెందిన వైసిపి కార్యకర్తగా ఉన్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని నిరంజన్ రెడ్డి తెలిపారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల నియోజకవర్గంలో పాఠశాలల విలీన ప్రక్రియను వివాద రహితంగా చేపడతాం. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ,తల్లితండ్రుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ముందుకు సాగుతాం. అవసరమైతే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి సానుకూల పరిష్కారానికి కృషి చేస్తా. నియోజకవర్గంలో ఏ పాఠశాలను కూడా మూసి వేయకుండా చర్యలు తీసుకుంటాం. విద్యాశాఖ అధికారుల సమావేశంలో శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం పులివెందుల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ఏడు మండలాల విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఈ సమావేశంలో గత ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ ప్రాథమిక విద్యా విధానం గందరగోళానికి గురైందని, గత ప్రభుత్వం తీసుకొచ్చిన వివాదాస్పద జి ఓ 117 రద్దయినా, పాఠశాలల విలీనంపై స్థానిక అభ్యంతరాలు ఉన్నాయని అధికారులతో ఆయన పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారేద్యంలో ప్రభుత్వ విద్యకు పూర్వ వైభవం వచ్చిందని సమీక్ష సమావేశంలో ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిపాదించిన కొత్త విధానంలో ఐదు రకాల పాఠశాలలు శాటిలైట్ ఫౌండేషనల్ స్కూల్, బేసిక్ ప్రైమరీ స్కూల్, మోడల్ ప్రైమరీ స్కూల్



అధికారులతో శాసనమండలి సభ్యులు చర్చించడం జరిగింది. డ్రాప్ అవుట్స్ నివారణ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్ల కేటాయింపు, ప్రాథమిక పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి సంసుద్దీన్ మరియు మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను బహిష్కరిద్దాం-సమాజాన్ని కాపాడుదాం

### ఎంపీడీవో రమణారెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ ప్లాస్టిక్ సంచులను బహిష్కరించి, ప్లాస్టిక్ రహిత సంచులను వినియోగించాలని పోరుమామిళ్ల ఎంపీడీవో రమణారెడ్డి పేర్కొన్నారు. ప్రతినెల మూడో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా మండలంలోని అన్ని పంచాయతీలలో ప్రత్యేక ర్యాలీలు, గ్రామసభ లు నిర్వహించడం జరిగింది. రంగసముద్రం పంచాయతీలో జరిగిన గ్రామసభలో ఎంపీడీవో తో పాటు జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు సీఎం భాష మాట్లాడుతూ ప్లాస్టిక్ ను వినియోగించడం ద్వారా అనేక అనర్థాలు వస్తున్నాయి అన్నారు, ప్లాస్టిక్ భూమిలో కలిసేందుకు కొన్ని వందల సంవత్సరాలు పట్టే అవకాశం ఉందన్నారు. హోటల్ లలో ప్లాస్టిక్ వినియోగం ఎక్కువగా ఉంటుందని దీని ద్వారా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రతి ఒక్కరు సమిష్టిగా ఇంటింటికి తిరిగి దీనిపై అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఇసాక్ వెంకటయ్య ఉపసర్పంచ్ ప్రసాద్ పాల్గొన్నారు.

## వసతి గృహాలపై నిత్య పర్యవేక్షణ : ఆచార్య ఎస్. రఘునాథ రెడ్డి

### వసతులపై ఆరా... విద్యార్థులతో కలిసి భోజనం





వై. వి. యు..పెండ్లిమర్రి మేజర్ న్యూస్ బోధన పరిశోధనల పరంగా బిజీగా ఉన్నప్పటికి వసతి గృహాల పర్యవేక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని యోగివేమన విద్యాలయ కళాశాల ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ ఎస్. రఘునాథరెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయంలోని తన చాంబర్లో విశ్వవిద్యాలయ వసతి గృహ సంక్షేమ అధికారులతో శనివారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను ఆరాతీశారు. అనంతరం మాట్లాడుతూ వసతి గృహాల్లోని విద్యార్థుల కోసం ఆంగ్ల, తెలుగు దినపత్రికలు తెప్పించనున్నామన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు, సమకాలీన సంఘటనలను ఎప్పటికప్పుడు తెలుసుకునే సౌకర్యం దినపత్రికల వల్ల కలుగుతుందన్నారు. విద్యార్థినిల కోసం తైక్వాండో రెండో దశ శిక్షణ రెండు రోజుల్లో ప్రారంభిస్తామని. డీఎస్సీ రాసే వారి సంఖ్యను బట్టి శిక్షణ ఇవ్వాలనే ఆలోచన కూడా చేస్తున్నామన్నారు. అందరూ అంకితభావంతో పని చేయాలని, నిత్యము పర్యవేక్షణ చేస్తూ ఉండా లన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం ఆలోచనలు చేసి అమలుకు ప్రయత్నించాలని కోరారు. అనంతరం బాలికల వసతి గృహానికి వసతి గృహ సంక్షేమ అధికారులతో పాటు వెళ్లి ఆహార పదార్థాలను పరిశీలిం చారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆహార పదార్థాలు ఎలా ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో వసతి గృహ సంక్షేమ అధికారులు డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ రామ్ మనోహర్ రెడ్డి, డాక్టర్ వర ప్రభాకర్, డాక్టర్ డి.ఆర్.సతీష్ బాబు, డాక్టర్ అను ప్రసన్న, డాక్టర్ జిల్లెల్ల మెర్సీ విజేత, ప్రజా సంబంధాల విభాగ సంచాలకులు డాక్టర్ పి సరిత, డాక్టర్ టి.సురేశ్ బాబు, ప్రధాన ఆచార్యుల కార్యాలయం సిబ్బంది గాయత్రి పాల్గొన్నారు.

## కాశినాయనపై దాడికి రాయలసీమ పట్ల వివక్ష కారణమా ?

### రాష్ట్రమంత్రి లోకేష్ చొరవ అభినందనీయం !



కడప సిటీ మేజర్ న్యూస్ జ్యోతి క్షేత్రంలో కాశినాయన ఆశ్రమ వసతి గృహాలను ఫారెస్ట్ అధికారులు పడగొట్టడం దిగ్భ్రాంతికరమని, ఈ కూల్చివేతకు రాయలసీమ పట్ల రాజ కీయ, అధికార యంత్రాంగంలో వున్న వివక్షతే కారణమని రాయల సీమ ఆకాంక్షల పౌర వేదిక కోఆర్డినేటర్ అలవల పాటి రఘునాథరెడ్డి అన్నారు. కడుపున పుట్టిన బిడ్డలు కాసింత ముద్ద పెట్టకపోతే ఆ వృద్ధులను ఆదుకుంటున్న సామాన్య ఆధ్యాత్మిక కేంద్రమైన కాశినాయనపై హై ప్రొఫైల్ అధికార గణం ఎందుకు కక్ష కట్టిందో సమాధానం చెప్పాల న్నారు. కుల మత గోత్రాలను పట్టించుకోకుండా అన్నార్తులను ఆదుకుంటున్న ఇలాంటి ఆశ్రమాలకు పెంచి పోషించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని అన్నారు. ఈ కూల్చివేతకు అటవీ నిబంధనల్ని కారణంగా ఉటంకించడం ఆమోదయోగ్యం కాద న్నారు. కాశినాయన ఆశ్రమ నిర్వాహకులు నిత్యాన్నదానం పేరిట ఇక్కడకు వచ్చే భక్తుల్ని చందాలు, విరాలాల పేరిట దోచుకోవడం లేదన్నారు.. రైతులకై రైతులే స్వచ్ఛందంగా నడుపుకునే అరుదైన ఆశ్రమం ఇది అన్నారు. ఉప ముఖ్యమంత్రి పరిధిలోని అటవీ శాఖ దుందుడుకు వ్యవహారంలో కీలక రాష్ట్ర మంత్రి లోకేష్ దిద్దుబాటు చర్యలకు సిద్ధపడటం అభినందనీయం అన్నారు. అనవసర వివాదానికి బాధ్యులైన అధికారులను ఈ సంఘటనకు ఎందుకు పాల్పడ్డారో విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

**ఏపిజిబి ప్రధాన కార్యాలయం తరలి పోకుండా మంత్రి లోకేష్ రంగంలోకి దిగాలి :**

కాశినాయన వ్యవహారంలో స్పందించినట్లుగానే, రాష్ట్ర కీలక మంత్రి నారా లోకేష్ ఎపిజిబి ప్రధాన కార్యాలయం తరలిపోకుండా జోక్యం చేసుకోవాలని 'రాయలసీమ ఆకాంక్షల పౌర వేదిక' కోఆర్డినేటర్ రఘునాథ రెడ్డి కోరారు. రాష్ట్రంలో 4 గ్రామీణ బ్యాంకుల విలీనం తర్వాత పెద్ద బ్యాంక్ అయిన ఏపీజీబి ప్రధాన కార్యాలయం వున్న కడప లోనే రాష్ట్ర స్థాయి ప్రధాన కార్యాలయం కొనసాగాలని ఈ ప్రాంతంలో రాజకీయ అనుబంధాలకు అతీతంగా అందరూ కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ విషయం పై రాష్ట్ర ప్రభుత్వంలో కీలక మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ఫోకస్ పెట్టి, రాయలసీమ ప్రజల మనోభావాల్ని దృష్టిలో పెట్టుకొని ప్రధాన కార్యాలయం అమరావతికి తరలి పోకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



పోరుమామిళ్ల మేజర్ న్యూస్. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కడప డిఎఫ్ఓ వినీత్ కుమార్ ఆదేశాల మేరకు పోరుమామిళ్ల ఫారెస్ట్ రేంజ్ అధికారి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో రేంజ్ తన సిబ్బందితో కలిసి పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, సెక్షన్ అధికారులు రమణయ్య, రమణ బీట్ అధికారులు కరుణాకర్, భారతి, కృష్ణయ్య, వెంకటసుబ్బయ్య, మల్లికార్జునుడు డాగ్ స్క్వాడ్ హాసన్, చరణ్ మరియు ప్రొటెక్షన్ ఫోర్స్ పాల్గొన్నారు.

# జ్యోతి క్షేత్రంను పరిశీలించిన విజయ జ్యోతి



కాశి నాయన మేజర్ న్యూస్ కాశి నాయన మండలం జ్యోతి క్షేత్రం గత కొన్ని రోజులుగా ప్రముఖ కాశిరెడ్డి నాయన జ్యోతి క్షేత్రంను అటవీశాఖ అనుమతులు లేవని కూలగొట్టడానికి ప్రయత్నిస్తున్న కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని దీనిని వెంటనే విరమించుకోవాలని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి పేర్కొన్నారు. నేడు ప్రముఖ కాశిరెడ్డి నాయన జ్యోతి క్షేత్రంలో కులగొట్టిన భవనాలను ఆమె పరిశీలించి, గొప్ప ఆధ్యాత్మిక గురువు కాశిరెడ్డి నాయన అని, చుట్టుపక్కల అనేక గ్రామాలలో అనేకమంది భక్తులను సంపాదించుకున్న ఘనత కాశిరెడ్డి నాయనకే దక్కిందని ఆమె కొనియాడారు. అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలో ఉండి కూడా, అటవీ శాఖ అనుమతులు లేవని జ్యోతి క్షేత్రాన్ని పడగొట్టాలని చూడటం చాలా దారుణమని ఆమె అన్నారు. టైగర్ జోన్ పరిధి జ్యోతి క్షేత్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉందని, ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తే ఆ పరిధిలో రక్షణ గోడను నిర్మించుకునేందుకు దాతలే సిద్ధంగా ఉన్నారని ఆమె తెలుపుతూ! జ్యోతి క్షేత్రం పరిధి ఏ మేరకు ఉందో అంత స్థలాన్ని ప్రభుత్వం క్షేత్రానికి కేటాయించి, కూలదోసిన భవనాలను ప్రభుత్వమే తమ సొంత నిధులతో నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఆలయ నిర్వహకులు చెన్నారెడ్డి, రమణారెడ్డి మరియు బయపు రెడ్డి లతో మాట్లాడుతూ ! కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అటవీశాఖ అనుమతులు మరియు నిర్మాణ పనులు జరిగేంత వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆమె భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు డాక్టర్ అన్వర్, ఓ .బి. సి. బద్వేల్ నియోజకవర్గ చైర్మన్ గురప్ప, మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భాష ,ముజాహిద్, అష్రఫ్ అలీ ,సుమేర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర...స్వర్ణాంధ్రపై అవగాహన కార్యక్రమం




పెండ్లిమర్రి, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని పెండ్లిమర్రి గ్రామపంచాయతీ శనివారం నాడు స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల అభివృద్ధి అధికారి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ ను, పర్యావరణ కాలుష్యము ను దుకాణాల యజ మానులతో ప్లాస్టిక్ కవర్ల కు బదులుగా కాటన్ సంచుల వాడకం గురించి వారికి అవగాహన కల్పిస్తూ, పెండ్లిమర్రి నాలుగు రోడ్ల కూడలి యందు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ. పి. ఆర్. డి. శివరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీపతి, పెండ్లిమర్రి సర్పంచ్ నాగ మల్లారెడ్డి,, చెర్లోపల్లి సర్పంచ్ సంగటి గంగిరెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, పంచాయతీ హరిత రాయబారులు పాల్గొన్నారు.

# జమ్మలమడుగు హాస్టల్ పట్ల ఏఎస్ డబ్ల్యూఓ నిర్లక్ష్యం : ఎస్ఎఫ్ఐ

జమ్మలమడుగు మేజర్ న్యూస్: పట్టణంలోని అక్షయ అనే హాస్టల్ విద్యార్థిని మరణించడం జరిగింది గతంలో కూడా హాస్టల్ ఎదుట ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడడం జరిగింది. ఏఎస్ డబ్ల్యూ ఓ హాస్టల్లో పట్ల నిర్లక్ష్యం వ్యవహరించారు అని వారి పై చర్యలు తీసుకోవాలని అలాగే జిల్లా అధికారులు హాస్టల్ కు సరైన సదుపాయాలు కల్పించాలని,భారత విద్యార్థి ఫెడరేషన్ కోరుతున్నాం అని అన్నారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎద్దు రాహుల్ మాట్లాడుతూ జమ్మలమడుగు ప్రాంతంలోని హాస్టల్ అక్షయ అనే విద్యార్థిని ఆత్మహత్య ప్రయత్నం చేసి చికిత్స పొందుతూ మరణించడం జరిగింది.ఇలాగే గతంలో ఇద్దరు విద్యార్థినిలు అదే హాస్టల్ గేటు దగ్గర ఆత్మహత్య ప్రయత్నం చేయడం జరిగింది. హాస్టల్ లో వార్డెన్, పనిచేసే వర్కర్లు పనితీరులో నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఒకేవైపు, మరో వైపు హాస్టల్లో సరైన సౌకర్యం గల సీసీటీవీ కెమెరాలు లేకపోవటం,హాస్టల్ పరిష్కాలలో రాత్రి సమయాల్లో కొందరు హాస్టల్ పరిసరాలలో తిరుగుతున్నా పటించుకొనే వారు లేకపోవడం వలన ఇలాంటి ఎన్నో దారుణాలు జరిగే అవకాశం ఉంది. ఇన్ని జరుగుతున్నప్పుడు కూడా ఏ ఎస్ డబ్ల్యూ ఓ హాస్టల్ పట్ల చూప్యంగా




ఉన్నట్లు కనపడుతుంది. హాస్టల్లో వర్కర్లు,వార్డెన్ పనితీరు ఏ విధంగా ఉందని అని చూడవలసిన బాధ్యత వారికీ ఉంది.కానీ ఏ ఎస్ డబ్ల్యూ ఓ ఆఫీసుకి పరిమితం అయినట్లు కనబడుతుంది.కాబట్టి జిల్లా ఉన్నతాధికారులు జమ్మలమడుగు హాస్టల్ పై మౌలిక సదుపాయాలు కల్పించి హాస్టల్ పై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ గా డిమాండ్ చేస్తున్నమ్ లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రంపల్లి అజయ్,నాయకులు రమేష్,అరవింద్,దేవ తదితరులు పాల్గొన్నారు.

# ఆహార విజ్ఞాన శాస్త్ర- సాంకేతిక కళాశాలలో “స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమం




పులివెందుల మేజర్ న్యూస్ పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో “స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమంలో భాగంగా “సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ-పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించడం” అనే అంశం మీద కార్యక్రమం 15 మార్చి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు డాక్టర్. జయమ్మ మరియు డాక్టర్. నివేదిత మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు కళాశాల ప్రధాన భవనం వెనుక భాగం లో ఉన్న ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థ పదార్థాలను తొలగించి చెత్త కుండీలు లో వేశారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ అసోసియేట్ డీన్ అరుణ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు డాక్టర్. జయమ్మ డాక్టర్. నివేదిత, పి.డి డాక్టర్. రాజశేఖర్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామానికి అందరూ సహకరించాలి

## ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు




చెన్నూరు మేజర్ న్యూస్ : ప్లాస్టిక్ రహిత గ్రామానికి ప్రజల సహకారం అవసరమని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నిషేధానికి కృషిచేసి పర్యావరణ అభివృద్ధికి పాటుపడాలని ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు, ఈఓపిఅర్డి సురేష్ బాబు పిలుపునిచ్చారు.స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని రామనపల్లి, బయనపల్లి గ్రామ పంచాయతీలలో పర్యావరణ కాలుష్యం నివారణ పై మహిళా సంఘాలు,సచివాలయ సిబ్బంది,ఉపాధి సిబ్బంది, అంగన్వాడీ ఉపాధ్యాయులు, హరిత రాయబారులతో కలిసి ప్లాస్టిక్ నిర్మూలన పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు.అనంతరం సచివా లయంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగా హన కల్పించి బట్టలతో తయారుచేసిన బ్యాగులను వాడాలన్నారు. దుకాణాల వద్దకు వెల్లి ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలపై అవగా హన కల్పించి నోటీసులు అందించారు.అందరి సహకారంతో గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా చేయాలన్నారు.అనంతరం పంచా యతీలోని పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిం చి తిన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిర్డి సురేష్ బాబు,పంచాయతీ ప్రత్యేక అధికారి సునీత,పంచాయతీ కార్యదర్శి గురువేశ్వర రావు,గ్రామ సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, మెడికల్ సిబ్బంది, ఉపాధి సిబ్బంది,హరిత రాయబారులు పాల్గొన్నారు.

# విద్యాసామాగ్రి పంపిణీ

పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని సెంటెన్స్ స్కూల్లో పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు కేపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోల ప్రసాద్, ప్రధానో పాధ్యాయురాలు చేతులమీదుగా విద్యార్థులకు పెన్నులు, అట్టలు, కామ్ బాక్స్ లు విద్యా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి పరీక్షలు బాగా రాసి ఫస్ట్ మార్కులు సాధించాలన్నారు. ఫస్ట్ మార్కులు సాధించడంతో పాఠశాల కు, తల్లిదండ్రులకు ,గ్రామానికి మంచి పేరు వస్తుందన్నారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రతి ఒక్కరూ పరీక్షలకు వెళ్లేటప్పుడు నీళ్ల



బాటలు తీసుకొని వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది ప్రసాద్ యువసేన పాల్గొన్నారు.

# దుప్పట్లు పంపిణీ చేసిన మధుసూదన్ రెడ్డి




యర్రగుంట్ల మేజర్ న్యూస్ పట్టణం అర్బన్ హెల్త్ సెంటర్ నందు శనివారం మండల ఇంచార్జ్ తప్పెట్ల మధుసూదన్ రెడ్డి ఆసుపత్రిలో మంచం మీద ఉన్న పరుపుల పై పరుపుల పైకి దుప్పట్లు ఉచితంగా పంపిణీ చేశారు. అంతకుముందు ఆసుపత్రికి వచ్చినప్పుడు దుప్పట్లు లేని విషయాన్ని గమనించి అన్ని మంచాల పరుపుల మీదికి దుప్పట్లు పంపిణీ చేశారు ఇంకా ఏమన్నా మీకు సమస్యలు ఉంటే చెప్పండి అనగా అర్బన్ సెంటర్లో పేషెంట్లు ఎక్కువగా వస్తున్నారు. మెడిసిన్స్ తక్కువగా వస్తున్నాయని ఆ మెడిసిన్స్ ఎక్కువ వచ్చేదానికి ప్రయత్నం చేయండి అని ఓబులేసు సూపర్వైజర్ కోరారు. తప్పకుండా అధికారులతో మాట్లాడి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనాథ్ సూపర్వైజర్ ఓబులేసు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు సంజీవరెడ్డి నాయకులు రమేష్ నాయుడు చిన్న సెట్ పెద్ద సెట్ మున్నా పాల్గొన్నారు.

## స్వయంభు నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు..!





బద్వేల్ మేజర్ న్యూస్ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు ఫాల్గుణ మాసం ఆరంభంతో మూడవ శనివారం సందర్భంగా స్వామి వారికి ఆలయ పురోహితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం స్వామి వారికి పలు రకాల పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం స్వామివారు స్వయంగా కలిసి ఉండకూడదు ప్రతి శనివారం ఆలయ ప్రాంగణము నందు స్వామి వారికి పలు రకాల ప్రత్యేక పూజ కార్యక్రమం పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా స్వామివారిని దర్శించుకునేందుకు చుట్టు గ్రామాల ప్రజలే కాకుండా దేశ విదేశాల్లో ఉండేవారు కూడా వీడియో కాల్ ద్వారా స్వామివారిని దర్శించుకుని ఆయన ఆశీస్సులు పొందుతూ ఉండడం విశేషం స్వామివారి పూజాధి కార్యక్రమాలని భక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొని తనంతరం స్వామివారిని కాయ కర్పూరం అర్పించి తీర్థప్రసాదాలు ,తదుపరి ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ మంగళవారం రోజున స్వామి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా నరసింహ స్వామికి ప్రత్యేక అభిషేకం కలదు కానీ ఈ అభిషేకంలో పాల్గొనదల్చిన భక్తులు ఉదయం 5:30 గంటలు చేరుకోవాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు, స్వాతి నక్షత్రం మంగళవారం కావున చాలా కాలం నుంచి పరిష్కారం కానటువంటి పనులు కూడా పరిష్కారమవుతాయి అలాగే అభిషేకంలో పాల్గొనడం దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు,ఋణ బాధలు తొలగిపోతాయని మనసు మమత మనశాంతి ప్రశాంతత ఉంటుందని ప్రగాఢ నమ్మకం,వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించి అనంతరం,అన్న ప్రసాద కార్యక్రమము నిర్వహించారు. అన్నదాన ప్రసాద కార్యక్రమాన్నినిర్వహించిన వారు నెల్లూరు పట్టణం చెందిన మీజర్ ఎర్త్ మూవర్స్ అధినేత యేరుబండి.శ్రీనివాసరావు ధర్మపత్ని సత్యజ్యోతి వారి సహకారంతో భక్తులకు అన్నదాన వివరణ చేశారు.ఈ కార్యక్రమంలో బొమ్మన ఫౌండేషన్ చైర్మన్ బొమ్మన విజయ నరసింహులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళకు రక్తదానం చేసిన ఎంపిటిసి కలవకూరి రమణ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ కడప జిల్లా కాశినాయన మండలం వడ్డమాను గ్రామానికి చెందిన వెంకటసుబ్బమ్మ అను మహిళకు ఆరోగ్య పరిస్థితి సరిగా లేనందున ఓఎల్ఎఫ్ ఆసుపత్రి నందు అడ్మిట్ కావడం జరిగింది. ఆమెకు బి పాజిటివ్ రక్తం అత్యవసరంగా అవసరం అయినది. వాట్సాప్ గ్రూపులలో వచ్చిన సమాచారం మేరకు స్పందించిన పోరుమామిళ్ల మండలం రంగసముద్రం1 ఎంపిటిసి కలవకూరి రమణ ఆమెకు బి పాజిటివ్ రక్తాన్ని రక్తదానం చేశారు. ఆపదలో ఆదుకున్న కలవకూరి రమణకు ఆమె కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్వచ్ఛత - పరిశుభ్రత ప్రతి పౌరుని బాధ్యత

## ఎమ్మెల్సీ - మున్సిపల్ చైర్మన్



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణం లోని బాకరాపురం ప్రాంత సమీపం లో లయోలా డిగ్రీ కళాశాల యాజమాన్యం, విద్యార్థులతో కలిసి నేడు పులివెందుల పట్టణ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మున్సిపల్ కమిషనర్ రాముడు, కళాశాల యాజమాన్యం ఆంటోనీ స్వామి, ప్రిన్సిపల్ జోజి రెడ్డి, వన చిన్నప్పా స్వచ్ఛత – పరిశుభ్రత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మన పరిసర ప్రాంతాలలో పారిశుధ్య సిబ్బందిది మాత్రమే చెత్త నిర్వహణ బాధ్యత కాదని, ప్రజల్లో నుంచి కూడా చైతన్యం రావాలని, ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దీవస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, స్వచ్ఛతను కాపాడటం అనేది మన అందరి బాధ్యత అని, ఇంటి లోపల మాత్రమే కాదని, ఇరుగు పొరుగు పరిసరాలను కూడా శుభ్రం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అంతేకాకుండా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని కళాశాల ప్రిన్సిపల్ పేర్కొన్నారు. కరపత్రాలను పంచి ప్రజలకు మరింత అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ఉమెన్ సెల్ కో ఆర్డినేటర్ కళ్యాణి రెడ్డి, గణిత శాస్త్ర గంగా దేవి,వెలవలి సుధీర్, డాక్టర్ ఉదయ్, రమణా రెడ్డి మరియు అధ్యాపక బృందం , విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## పులివెందుల మున్సిపాలిటీకి రూ. 90 లక్షల 11వేలు ఆదాయం

### మార్కెట్ కూరగాయల, జంతువుల శాల, పార్కింగ్ సవాల్ – మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌లు

**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణంలోని కూరగాయల దినసరి గేటు వసూలు, జంతువుల శాల, లారీల పార్కింగ్ వేలంపాటను శనివారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాముడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వర ప్రసాద్ పాల్గొని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే గేటు వసూలు చేయాలని గుత్తేదారులకు సూచించారు. అనంతరం ఆర్ఐ మధు ఆధ్వర్యంలో వేలంపాటను నిర్వహించారు ముందుగా జంతు వలసలకు సర్కార్ వారి పాట మూడు లక్షల 34 వేల రూపాయలు పెట్టగా 4 లక్షల 41 వేల రూపాయలు సుశీలమ్మ పాట పాడి దక్కించుకున్నారు. పార్కింగ్ సంబంధించి సర్కారు వారి పాట 30 లక్షల 34 వేల రూపాయలు పెట్టగా 34 లక్షల 35 వేల రూపాయలకు పద్మావతి వేలంపాటి దక్కించుకున్నారు. అలాగే కూరగాయల మార్కెట్ కు సంబంధించి 44 లక్షల 47 వేల రూపాయలు సర్కార్ వారి వేలంపాట వేగా 50 యొక్క లక్ష 35000 పాడి శ్రీనివాసరెడ్డి దక్కించుకున్నారు. మొత్తం9,011000 మున్సిపాలిటీకి ఆదాయం.ఈ సందర్భంగా కమిషనర్ రాముడు మాట్లాడుతూ మీరు పాడిన పాటకు 18% జిఎస్టి కలిపి మొత్తం డబ్బును సోమవారం లోపల చెల్లించాలన్నారు. అలా చెల్లించిన యెడల పాడిన సవాలు క్యాన్సల్ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే గేటు వసూలు చేయాలన్నారు. అలాగే ఎవరైనా ఎక్కువ వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తే వారు పాడిన సవాల్ ను క్యాన్సల్ చేయడం జరుగుతుందన్నారు. డబ్బులు కూడా రిటర్న్ ఇవ్వడం కుదరదన్నారు. ప్రభుత్వ నిర్వహించిన ధరల పట్టిక ఉన్న పుస్తకాలను మున్సిపాలిటీ మీకు అందిస్తుందన్నారు. పుస్తకాల్లో ఉన్న డబ్బులకన్నా ఎక్కువ వసూలు చేసిన వారిని తొలగించడం జరుగుతుందన్నారు. మీరు కట్టే ప్రతి రూపాయి మున్సిపాలిటీ అభివృద్ధికి అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే ఇప్పుడే చూసుకోవాలి అని వేలం పాడిన తర్వాత ఎవరు బాధ్యులు కాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భవిష్యత్‌తరాల కోసం పర్యావరణాన్ని కాపాడు కుందాం..!

### టిడిపి యువనేత రితేష్ రెడ్డి



బద్వేర్ మేజర్ న్యూస్ స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛభారత్. కార్యక్రమంలో భాగంగా శనివారంబద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు పూల బావి వీధి 6 వ వార్డు నందు మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి సమన్వయకర్త రితేష్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవితరాల భవిష్యత్తు బాగుండాలంటే, మనం పర్యావరణాన్ని కాపాడు కోవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని ప్రతి ఒక్కరు తమ తమ పరిసర ప్రాంతాలలో స్వచ్ఛందంగా పారిశుధ్యం పై దృష్టి పారిశుధ్యం నిర్వహణ సక్రమంగా లేకపోతే పలు రకాల అంటువ్యాధుల బారిన పడతారని అన్నారు. మునిసిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ పరిసర అనే అంశంపై వాడ వాడల పోస్టర్ల ద్వారా ప్రసరిస్తున్నామని ప్రజలను అప్రమత్తం అంతేకాకుండా ప్లాస్టిక్ నివారణ కోసం ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాల ను నిర్మూలించాలన్నారు. స్వర్ణాంధ్ర 2047' లక్ష్యాన్ని సాధించాలంటే పరిశుభ్రత మీద మన అందరిలో బాధ్యత కలగాలి. "భవితరాల భవిష్యత్తు బాగుండాలంటే, మనం పర్యావరణాన్ని కాపాడుకోవడం, పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు అన్నారు. అనంతరం స్వచ్ఛభారత్ పోస్టర్లను ఆవిష్కరించారు !ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు బంగారు అంగడి ఆనంద్ సింగ సాని విజయకుమార్ ( బుజ్జి) కోడిపుంజు మెప్మా సిబ్బంది సచివాలయం సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిత్ర లేఖనంలో బాలుర పాఠశాల విద్యార్థులు ప్రతిభ



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల విద్యార్థులు చిత్ర లేఖనంలో ప్రతిభ చూపినట్లు హెచ్ఎం శివ మునెమ్మ, డ్రాయింగ్ మాస్టర్ సురేష్ కుమార్ తెలిపారు. స్వర్ణాంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో సింగల్ యూస్ ప్లాస్టిక్ పై చిత్ర లేఖనం పోటిలు నిర్వహించారు. చిత్ర లేఖనం పోటిల్లో విద్యార్థులు హజరైనారు. ప్లాస్టిక్, పరిశుభ్రతకు సంబంధించిన ఆయా అంశాలపై బోమ్మల రూపంలో విద్యార్థులు డ్రాయింగ్ వేయడం జరిగింది. దీంతో పలువురు విద్యార్థు లను అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం శివ మునెమ్మ, డ్రాయిం గ్ మాస్టర్ సురేష్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైవీయూలో స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణ భారత్...




**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ అంధ్ర స్వర్ణభారత్ కార్యక్రమాన్ని యోగి వేమన విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. విశ్వవిద్యాలయంలోని హుమానిటీస్, గురుకులం, ప్రిన్సిపల్ కార్యాలయ ప్రాంగణం, సైన్స్ బ్లాక్ లలో విద్యార్థులు స్వచ్ఛందంగా పరిసరాలలో ఉన్న చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించారు. విశ్వవిద్యాలయ కళాశాల ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి విద్యార్థులతో కలసి పరిసరాలలోని వ్యర్థాలను తొలగించి స్వచ్ఛ అంధ్ర కార్యక్రమం ప్రారంభించారు. ఒకసారి మాత్రమే వినియోగించే ప్లాస్టిక్ వస్తువులను నివారించాలని ఉద్బోదించారు. స్వచ్ఛ ఆంధ్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ కె. లలిత, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట్రామిరెడ్డి, ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు విద్యార్థులతో కలిసి శ్రమదానం చేసి విద్యార్థులలో స్వచ్ఛ స్ఫూర్తిని నింపారు. ప్రతి నెల మూడో శనివారం కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం ఒక ఉన్నత సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని మనమంతా ముందుకు తీసుకువెళ్లాలన్నారు. వై వి యు అధికారులు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. డీన్లు ఆచార్య చంద్ర ఓబుల రెడ్డి, ఆచార్య సుబ్బరాయుడు, ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్త డాక్టర్ వెంకట రామిరెడ్డి, ప్రజా సంబంధాల విభాగ సంచాలకులు డాక్టర్ పి సరిత, విశ్వవిద్యాలయ విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ యూనిట్ల పిఓలు, వాలంటీర్లు, పాల్గొన్నారు.

## విజయవంతమైన ఆవిర్భావ దినోత్సవం

### దిశా నిర్దేశం చేసిన అధినేత పవన్ కళ్యాణ్
### సీనియర్ నేత డా.దాసరి రవిశంకర్



**వేంపల్లె, మేజర్‌న్యూస్ :** పీఠాపురంలో జరిగిన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ సక్సెస్ అయ్యిందని, అందులో తమ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారని ఆ పార్టీ పులివెందుల నియోజ కవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ అన్నా రు.జరి గిన ఆవిర్భావ దినోత్సవానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి లక్షల మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వీర మహిళలు హాజరైనట్టు చెప్పారు.తాము కూడా అన్నమయ్య,కడప జిల్లాల నుంచి వేలాది మంది తరలి వెళ్లామని చెప్పారు.తమ పులివెందుల నియోజకవర్గం నుంచి దాదాపు వెయ్యి మంది హాజరైనట్టు చెప్పారు.వేదిక పై పార్టీ అధినాయకులు ఎంతో సమయస్ఫూర్తితో, ఉద్వేగ భరితం గా మాట్లాడి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపారని చెప్పారు. దానిని స్ఫూర్తిగా తీసుకుని అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని చెప్పారు. ఆవిర్భావ సభలో తనతో పాటు పొలిశెట్టి సాయి,నాగ మల్లికార్జున, మహేష్, మహబూబ్ బాషా, సంపత్, హరినాథ్, లక్ష్మీనారాయణ, ఉమర్ , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

## ఘనంగా టిడిపి నాయకుడు మదన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### కేక్ కటింగ్ చేసిన మదన్
### ముఖ్యఅతిథిగా లేబాక నాగేశ్వర్ రెడ్డి..



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని దిగువపల్లి గ్రామంలో దిగువపల్లి టిడిపి నాయకుడు సుధా మదన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి, జన్మదిన వేడుకలలో వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, వల్లూరు మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, సుధా మదన్మోహన్ రెడ్డి కేక్ కటింగ్ చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా జన్మదినాన్ని ఈ విధంగా జరుపుకున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు, నా మీద ప్రేమ చూపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు, గ్రామంలోని యువత, టిడిపి నాయకులు, టిడిపి కార్యకర్తలు, మండల పరిధిలోని పలువురు ముఖ్య అతిథులు మదన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు, ఈ వేడుకలలో సుధా రమణారెడ్డి. ఎల్లప్ప గారి రామచంద్రారెడ్డి. కొప్పల చిట్టిబాబు. షేక్ సద్దాం హుస్సేన్. లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతోఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** ప్రతి విద్యార్థి క్రమశిక్షణ పట్టుదల ఓర్పు సహనం కలిగి చదివినట్లయితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని కలసపాడు మండల విద్యాధికారి మస్తాన్వలి తెలిపారు. శనివారం కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు పెట్టుకున్న కోరికలను ఆశలను నెరవేర్చేందుకు ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి మాట్లాడుతూ, నేటి సమాజంలో విద్యార్థులు మొబైల్ కు అట్రాక్ట్ అయి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అయితే ప్రతి విద్యార్థి సమాజంలో తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవిస్తూ, సన్మార్గంలో నడవాలని ఆమె అన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. చివరిగా సాంస్కృతి కార్యక్రమాలతో ఈ కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థులు ఉపాధ్యాయ ఉపాధ్యాయురాలు సిబ్బంది పాల్గొన్నారు.

## ద్యార్థి మృతి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి: ప్రజా మరియు విద్యార్థి సంఘాలు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** పట్టణంలో నాగులకట్ట విధిలోని ఎస్సి హాస్టల్లో డిగ్రీ విద్యార్థిని మృతి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం నాడు ప్రభుత్వ ఆసుపత్రి నందు సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి కి టిడిపి జమ్మలమడుగు ఇంచార్జ్ భూపేష్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ చేనేత కార్మిక సంఘం నాయకులు వీరనాల శివ నారాయణ, సిరివెళ్ల లక్ష్మీనారాయణ, సిపిఐ నాయకులు ప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు దాసు, ఏఐఎస్ఎఫ్ నాయకులు పీటర్, ఎంఆర్పిఎస్ నాయకులు నరసింహులు మాట్లాడుతూ పట్టణంలో ఎస్సి కాలేజి హాస్టల్ నందు నిత్యం విద్యార్థినుల ఆత్మహత్యల వరుస సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు.దీనికి ప్రధాన కారణం హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యమే నని తెలిపారు. అంతే కాకుండా ఏ ఎస్ డబ్ల్యూ ఓ గురుప్రసాద్ హాస్టల్ రెగ్యులర్ తనిఖీలు నిర్వహించకపోవడంతో ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయి అన్నారు. కేవలం ఏఎస్డబ్ల్యూవో ప్రొద్దుటూరులోని తిష్ట వేసి ఏ హాస్టల్ పర్యవేక్షణ చేయకుండా చుట్టపుగా వచ్చి వెళ్తున్నాడని ఇక్కడి సమస్యలు గుర్తించడంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నాడు అన్నారు. ఎస్సీ హాస్టల్ వార్డెన్ ప్రభావతి కి గురు ప్రసాద్ అండదండలతోనే గతంలో నవంబర్ నెలలో ఇదే రీతిలో ఇద్దరు విద్యార్థులు హాస్టల్ లో ఆత్మ హత్యాయత్నం ప్రయత్నించిన సంఘటనలో వార్డెన్ కు కె హెచ్ డబ్ల్యు ఓ పూర్తి అండదండలు ఏర్పరిచి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం తోనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. కేవలం వార్డెన్ సస్పెండ్ చేయడం కాదు పర్యవేక్షణ చేసి నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్ కు పూర్తి అండదండలు ఇస్తున్న ఏ ఎస్ డబ్ల్యూ ఓ గురు ప్రసాద్ ని కూడా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.



అంతేకాకుండా హాస్టల్లో కొంతమంది ఒక పోస్ట్ ఉంటే అనాథరైజ్డ్ గా మిగతా వారికి ఉద్యోగం ఇచ్చి హాస్టల్ లో పెత్తనం చెలాయించే వారు కూడా ఎక్కువయ్యారు. సంబంధిత హాస్టల్లో పనిచేసే సిబ్బంది కూడా నిర్లక్ష్యం వహిస్తూ ఇష్టానుసారం వివరించడంతోనే ఈ సంఘటన పునరావృతం అవుతున్నాయి అన్నారు. ఎస్సీ కాలేజ్ హాస్టల్ లో ఆత్మ హత్య చేసుకున్నటువంటి విద్యార్థి మృతి పట్ల నిర్లక్ష్యంగా వహించిన సంబంధిత అధికారులపై హాస్టల్ సిబ్బందిపై పూర్తి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి మాట్లాడుతూ బాధ్యుల పైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు ఇన్చార్జి మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆత్మహత్య పట్ల నిర్లక్ష్యం వహించిన వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్




**బద్వేల్ టౌన్, మేజర్‌న్యూస్:** 14వ వార్డులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం 14వ వార్డు వైసిపి ఇంచార్జ్ పసరిటాల మౌలాలి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకం నిషేధం మరియు ప్లాస్టిక్ వాడడం వల్ల వచ్చు అనారోగ్యాల గురించి ఎస్‌కేడి నగర్ సచివాలయ సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ స్వచ్ఛందంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా ప్లాస్టిక్ వాడకం బదులు పేపర్ ప్లేట్లను సూచించారు ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## తూ. తూ. మంత్రంగా సామాజిక తనిఖీ

### సమయపాలన పాటించని జిల్లా అధికారులు

**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండల లోని స్థానిక వేముల లో ఉన్నటువంటి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన సామాజిక తనిఖీ కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యం తో మధ్యాహ్నం దాదాపు 3.10 నిమిషాలకు ప్రారంభమయింది.సభ ఆలస్యం వలన సభ కు హాజరు అయిన మండల ప్రజాప్రతినిధులు, ప్రజలు,ఉపాధి హామీ కూలీలు వెనుతిరిగి వెళ్ళిపోయారు.ఈ కార్యక్రమం మధ్యాహ్నం 3.10 కి పిడి అది శేషారెడ్డి సమావేశం ను ప్రారంభించగా, తనకి బృందం గత నెల 18 తేదీ నుంచి విచారణ చేపట్టిన పనులు పై అధికారులు ఉపాధి హామీ,పంచాయతీ రాజ్ పనులు బహిరంగ తనిఖీలో వివరించారు. సమావేశానికి రికార్డు లతో హాజరు కానీ సిబ్బంది పై పిడి అదిశేష రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ




పథకము 2023-24 ఆర్థిక సంవత్సర మునకు సంబంధించి 18 వ విడత సామా జిక తనిఖీ బహిరంగ సమావేశమును ను మొత్తం మీద తూ తూ మంత్రంగా ముగిం చారు.ఈ కార్యక్రమం లో ఏ ఓ శ్రీను, ఏ ఈ అబ్దుల్లా, ఈ సి మధు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అహోబిల బెస్త గంగపుత్ర నిత్య అన్నదాన సత్రం అధ్వర్యంలో అన్నదానం

**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** ఆళ్లగడ్డ మండలం దిగువ అహోబిలం నందు శ్రీ అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా 3 రోజులుగా అనగా మార్చి 13 వ తేదీ, 14 వ తేదీ , 15 వ తేదీన బెస్త, గంగపుత్ర కుల బాందవుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమం ద్విగిజయంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో అన్నదాన సత్రం గౌరవ అధ్యక్షులు గువ్వల గంగాధర్ విచ్చేసి ఇప్పటి వరకు జరిగిన పనులకు సంతృప్తి తెలియజేస్తూ, కొన్ని సూచనలు ఇచ్చి రాబోయే కాలంలో జరిగే కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని తెలియజేశారు. రెండు రాష్ట్రాలనుండి వివిధ జిల్లాల కమిటీ సభ్యులు, బెస్త గంగపుత్ర పెద్దఎత్తున పాల్గొని సత్ర నిర్మాణ పనులను సదర్శించి తమ వంతు సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సత్ర నిర్మాణ కమిటీ అధ్యక్షులు గోడుగు హరీష్ గంగపుత్ర మాట్లాడుతూ ఇంతటి బృహత్కరమైన సత్ర నిర్మాణ పనులు కేవలం దాతల సహకారంతోనే నిర్మిచమైనది అని తెలుపుతూ, దాతలకు, ముఖ్యంగా ఇంతటి మహత్తర కార్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేయటానికి సహకరించిన కమిటీ సభ్యులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..

## మంత్రి లోకేష్ ఆదేశాలతో జ్యోతి క్షేత్ర కూల్చివేత భవనాల పునర్నిర్మాణ పనులు వేగవంతం..





**కాశినాయన, మేజర్‌న్యూస్ :** శ్రీ అవధూత కాశి నాయన మండలంలోని జ్యోతి క్షేత్రంలో ఇటీవల ఫారెస్ట్ అధికారులు కూల్చివేసిన భవనాలను మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకుడు బసిరెడ్డి రవీంద్రారెడ్డి పర్యవేక్షణలో పునర్నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు కూల్చి వేసిన భవనాల పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.. జ్యోతి క్షేత్ర సమస్యపై మంత్రి స్పందించడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న కాశిరెడ్డి నాయన భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.. జ్యోతి క్షేత్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.. అతి త్వరలో కూల్చివేసిన భవనాలను పూర్తి చేసి పున ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు..

## గృహ నిర్మాణ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సాయం

### ఎంపీడీవో భాస్కర్ బాబు



**అట్లూరు, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు గృహాలు మంజూరై ఇంకా అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు సాయాన్ని అందిస్తుందని అట్లూరు మండల ఎంపీడీవో భాస్కర్ బాబు శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎస్సీ, బీసీలకు 50వేలు, ఎస్టీలకు 75వేలు, అత్యంత వెనుకబడిన గిరిజనులకు లక్ష రూపాయలను అందజేస్తుందని అర్హులైన లబ్ధిదారులు సంబంధిత సచివాల యంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## ప్లాస్టిక్ రహిత ఉత్పత్తులను వాడాలి



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** స్వామివార్ల దర్శనానికి వచ్చే భక్తులు ప్లాస్టిక్ రహిత ఉత్పత్తులను వాడే విధంగా ప్రోత్సహించాలని వెల్లాలఆలయ ఈవో కె.వి. రమణ సూచించారు ప్రతి నెల మూడవ శనివారంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు ధ్యాన మందిరంలో ఆలయ అర్చకులు సిబ్బందితో ఈ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు ఆలయ పరిసరాల్లోని చెత్తాచెదరాన్ని ఏరి వేయించి పరిశుభ్రం చేశారు ప్లాస్టిక్ ఉత్పత్తులను ఉపయోగించకుండా వాటికి బదులుగా కాలుష్యానికి హానికరం కానీ సంచులను రీసైక్లింగ్ కు ఉపయోగించే వాటిని వాడాలన్నారు ప్రతి నెల ఒక్కో థీమ్ తో ఆలయపరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు అందులో భాగంగా భక్తులతో పాటు ఆల సిబ్బంది ఈ కార్యక్రమం పై అవగాహన పెంచుకోవాలన్నారు స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామ మోహన్ అర్చకులుదేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## అబుసాపేటలో వ్యవసాయ కార్యకర్తపొలంలో పంటకు సంబంధించి మెలకవలు

### వ్యవసాయ శాఖ ఏడి. నాగరాజ



**బద్వేల్ రూరల్,మేజర్‌న్యూస్:** బద్వేల్ మండలం అబ్బు సాహెబ్ పేట గ్రామంలో శనివారంసహాయ వ్యవసాయ సంచాలకులునాగరాజనారిబోయిన విజయ శేఖర్ అనే ప్రకృతి వ్యవసాయ కార్యకర్త మరియు రైతు పొలంలో పీఎండిఎస్ (ప్రీమానుసూన్ డ్రై సో యింగ్ )నిర్వహించడం జరిగింది. 30 రకాలు విత్తనాలు బీజామృతంతో విత్తన శుద్ధి ఘనజీవామృతం, బంకమన్ను తదితర పదార్థాలు ఉపయోగించి సీడ్ ఫెల్లటైజేషన్ (విత్తన గుళికలు) చేయడం జరిగింది .తదుపరి ఎటువంటి తడి లేకుండా భూమిలో వెదజల్లడం జరిగింది. దీని వలన విత్తనాలకు బంకమన్ను , బీజా మృతమ్,బూడిద ఉపయోగించి చేయడం వలన భూమిలో విత్తనాలు వర్షం వచ్చినంత వరకు చెడిపోకుండా ఉంటాయి. చీమలు కూడా తినవు. అతి తక్కువ వర్షం నమోదైన తరుణంలో కనీసం 10%ఎ౨% వర్షం పడిన ఇవి మొ లకొస్తాయి అన్నమాట. నీటీ ఆధారం లేని సందర్భాలలో పిఎండిఎస్ ఉపయోగపడుతుంది. 365 రోజులు పంట సాగు చేయాల్సిన నేపథ్యంలో ఈ పీఎండీఎస్ చాలా కీలకమైనటువంటి సాగు విధానం. ప్రకృతి వ్యవసాయంలో పిఎండిఎస్ ఇటీవల కాలంలో ఎక్కువగా ప్రోత్సహించడం జరుగుతుంది. అంటే తక్కువ నీటితో పలు రకాల పంటలను సాగు చేసే విధానం. ఎటువంటి సాగునీరు లేకుండా చేసేది ..వర్షంతోనే అడపాదడపా పడే వర్షాలతోనే మనము పంటలు సాగు చేయొచ్చు. 20 -30 రకాల గింజలను వాడే దాని వలన భూమిలో జీ వవైవిధ్యం పెరుగుతుంది .భూమి లోపల పొరల్లో అతిపెద్ద జీవవైవిద్యముంది. ఇందులో ఆచ్ఛాదన చేస్తాం .చెనక్కాయ పొట్టుగానీ ,కుళ్లిన వేరుశనగ కట్టెగానీ,ఇతర వ్యవసాయ వ్యర్థాలు, పంట మిగుళ్లు రెండించులు భూమి పైన వేస్తాము. దానివల్ల భూమి లోపల పొరల్లో ఉన్నటువంటి తడి ఆరిపోకుండా ఉంటుంది .చిన్నపాటి వర్షాలు, చిరుజల్లులకు కూడా భూమిలో ఉన్నటువంటి ఈ పెళ్ళటైజేషన్ ఏదైతే చేసి ఉన్నాము, బంకమన్ను, బీజామృతంతో , ఘనజీవామృతం కోటింగ్ ఇచ్చినటువంటి విత్తనం చెడిపోదు.. చీమలు కూడా తినవు.. కాబట్టి ఈ డ్రై సోయింగ్ విధానములో ఎటువంటి తడి లేకుండా చేసినటువంటి విధానం. కాబట్టి రైతులు నీటి వనరులు తక్కువ ఉన్నచోట 365 రోజులు డి మనం పంటలు సాగు చేసే పరిస్థితి ఉందంటే అది పీఎండీఎస్ విధానం. ఆ విధానాన్ని ఈరోజు నారిపోయిన విజయ శేఖర్ గారి పొలంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అంతా కలిసి రెండు ఎకరాలు చేయడం అభినందనీయం. కాబట్టి ఇది రైతుల ప్రయోజనార్థము అన్ని పత్రికలలో ప్రచురించవలసిందిగా మీడియా మిత్రులను కోరుచున్నాను.

## మహిళను కిరాతకముగా కత్తితో దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

### డిఎస్పి వెంకటేశ్వర్లు



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని గిడ్డంగి వీధిలో గురువారం అత్యంత కిరాత`కంగా కారంపొడి చల్లి లక్ష్మి దేవి అనే మహిళపై కత్తితో దాడి చేసి బంగారు దోచుకెళ్లిన ఆకుల నవీన్ ను తోల గంగనపల్లె వద్ద అరెస్టు చేసినట్లు కడప డి.ఎస్.పి వెంకటేశ్వర్లు కమలాపురం పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశంలో తెలిపారు. ముద్దాయి ఆకుల నవీన్ దుర్ వ్యసనాలకు క్రికెట్ బెట్టింగ్ , తదితర విలాసాలకు అలవాటు పడి ఒంటరిగా ఉన్న లక్ష్మీదేవి ఇంట్లో చొరబడి బంగారు ఎత్తుకెళ్లాడని అతని వద్ద ఒక సరుడు నల్లపూసల దండ కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. త్వరితగతిన కేసును చేదించిన సీఐ రోషన్, సిసిఎస్ సిఐ భాస్కర్ రెడ్డి ఎస్ఐ ప్రతాపరెడ్డి లను అభినందించి వారికి రివార్డులు కూడా వచ్చేందుకు పై అధికారులకు సిఫార్సు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా తల్లిదండ్రులు కూడా తమ పిల్లల యొక్క స్థితిగతులు తెలుసుకొని వారు ఎలాంటి వారితో స్నేహం చేస్తున్నారు ఏం చేస్తున్నారు అనే వాటిపై దృష్టి సారించాలని డిఎస్పి, వెంకటేశ్వర్లు తెలిపారు.

## దొండ్ల వాగు వద్ద కారు ప్రమాదం



లింగాల, మేజర్ణ్యూస్: లింగాల మండలంలోని దొండ్లవాగు గ్రామానికి చెందిన మొయిళ్ళ శివారెడ్డి కుమారుడు రాజేష్ కుమార్ రెడ్డి తన స్నేహితులతో కలిసి వారి బంధువుల వివాహానికి వెళుతూ కార్ యాక్సిడెంట్ జరిగినది. ప్రమాదవశాత్తు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. హఠాటేనా వారిని హాస్పిటల్‌కు తరలించారు.

## పదిలో అగ్రస్థానమే లక్ష్యం

### సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి - పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

### డీఈఓ డాక్టర్ షేక్ షంషుద్దీన్



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : పదిలో అగ్రస్థానమే లక్ష్యంగా, సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి,పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని డీఈఓ డాక్టర్ షేక్ షంషుద్దీన్ అన్నారు. శనివారం ఆయన నేటి దిన పత్రిక సూర్య ప్రతినిధితో మాట్లాడారు జిల్లా వ్యాప్తంగా 593 ప్రభుత్వ, ప్రైవేటు పాఠ శాలల నుంచి 27,800 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలను రాస్తున్నారని చెప్పారు. ఇందులో 14,330 మంది బాలురు, 13,470 మంది బాలికలున్నారని అన్నారు. ఈనెల 17 నుంచి జిల్లా వ్యాప్తంగా 161 పరీక్షా కేంద్రాల్లో పదోతరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించేలా చర్యలు చేపట్టామని తెలిపారు ఇందుకోసం ఇప్ప టికే పలుమార్లు అధికారులతో సమావేశం నిర్వహించి నిర్వహణపై సూచనలు, సలహాలను ఇచ్చామని తెలిపారు. పదోతరగతి ఫలితాల్లో వైఎస్ఆర్ జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. పదోతరగ తి ఫలితాల్లో మన జిల్లా అగ్రస్థానం సాధించడమే లక్ష్యంగా జిల్లా విద్యా శాఖ కసరత్తు ప్రారంభించింద ని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ షంషుద్దీన్ స్పష్టం చేశారు. ఇందు కోసం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటు ప్రత్యేక ప్రణాళికతో ముందు కువెళ్తు న్నట్లు అయన తెలిపారు. ఇటీవల ప్రీఫైనల్ పరీక్షలను పూర్తి చేశామని, అందులో వెనుక బడిన వారిపై ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అయన తెలిపారు. పది ఫలితాలపై ఇచ్చిన ఇం టర్వ్యూలో పలు విషయాలను పంచుకున్నారు.